జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి ఆదివారం 6 జూలై 2025 సంపుటి : 15 సంచిక : 293 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## చెక్కతో చేసిన సాధారణ కుర్చీలా చూడొద్దు

- మోదీ ఎమోషనల్ స్పీచ్.. ఈ కుర్చీ ప్రత్యేకత ఇదే!
- ఇది భారత్-ట్రినిడాడ్ అండ్ టొబాగో మధ్య ఉన్న స్నేహం, నమ్మకం, దృఢమైన ప్రజాస్వామ్య బంధానికి నిదర్శనం
- ఏళ్ల పాటు బ్రిటీష్ పాలనలో ఉన్న ట్రినిడాడ్ అండ్ టొబాగోకు 1962లో విముక్తి
- దీంతో ఈ దేశానికి 1968లో ఓ ప్రత్యేక బహుమతిని పంపించింది భారత ప్రభుత్వం.

## హైడెన్సిటీ రెసిడెన్షియల్

# జోన్‌కు ఆమోదం



- రాజధానిలో 20,494 ఎకరాల భూ సమీకరణకు గ్రీన్ సిగ్నల్
- అమరావతిలో అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు
- ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడెమీకి 12 ఎకరాలు కేటాయింపు
- పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీకి మరో 12 ఎకరాలు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ అథారిటీలో నిర్ణయాలు

**అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సమావేశమైన 50వ సీఆర్డీఏ అథారిటీ రాజధాని నిర్మాణానికి అవసరమైన కీలకమైన నిర్ణయాలను తీసుకుంది. మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీ, ఆర్థిక శాఖ, సీసీఎల్ఏకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజధాని పరిధిలో మరో 20,494 ఎకరాల మేర భూ సమీకరణకు అథారిటీ ఆమోదం తెలిపింది. పలనాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కార్లపూడిలేమల్లే, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లో ఈ భూ సమీకరణ చేసేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని ఇచ్చింది. రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివద్ధి ప్రాజెక్టులకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు ఆమోదాన్ని తెలిపింది. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలలో ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీల్లోని దాదాపు 58 ఎకరాల్లో ఈ హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ఎఫ్‌పిని ఆహ్వానించేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది. అలాగే అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హొటళ్లకు సమీపంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ చేసిన ప్రతిపాదనలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని - మిగతా3లో



## 20ఏళ్ల తర్వాత.. ఒకే వేదికపై ఠాక్రే సోదరులు

- 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం
- ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవడం ద్వారా మన పిల్లలు సరైన విషయాలు నేర్చుకొనే అవకాశం లేకుండా పోతోంది
- ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్నప్పటికీ తమ మాతృభాషలైన తెలుగు, తమిళం వంటి భాషల విషయంలో ఎంతో గర్వంగా ఉంటారు.

## మరో 30-40 ఏళ్లు జీవించాలని ఆశగా ఉంది




## పరిశ్రమల కేంద్రంగా ఎన్టీఆర్ జిల్లా

- ఎన్టీఆర్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం

**విజయవాడ**

ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధిపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఇంఛార్జ్ మంత్రి సత్య కుమార్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా ఉన్న వనరులు, పరిశ్రమల ఏర్పాటు, పర్యాటక అభివృద్ధి వంటి అంశాలపై ఎమ్మెల్యేలు, ఎంపీని అడిగి తెలుసుకున్నారు మంత్రి. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసే విధంగా - మిగతా3లో




# బడిబాట పట్టేందుకు సాయం

- చిన్నారుల ఆవేదన విని చలించిపోయిన మంత్రి లోకేష్
- పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య
- జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న కసి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవచ్చు
- నెల్లూరులోని ఈ చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అన్నివిధాల అండగా నిలుస్తాం'



**అమరావతి**

చదువంటేనే అమ్మో అని భయపడిపోతుంటారు విద్యార్థులు. అలాంటిది మాకు చదువు చెప్పించండి సారూ! అంటూ నెల్లూరులో భిక్షాటన చేసే ఇద్దరు బాలురు అధికారులను బతిమాలిన సంఘటన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకష్ దృష్టికి వెళ్లింది. దీనిపై ఆయన వెంటనే ఎక్స్ వేదికగా ఇలా స్పందించారు. 'నెల్లూరు విఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. ఆ చిన్నారుల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను. పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న కసి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవచ్చు. నెల్లూరులోని ఈ చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అన్నివిధాల అండగా నిలుస్తాం' అని పోస్ట్ చేశారు. అలాగే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన వెంకటరామ శ్రీకాంత్ అనే - మిగతా3లో

# రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

## రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం
## అరాచకాలు , దౌర్జన్యాలే తప్ప అభివృద్ధి శూన్యం రానున్న ఎన్నికల్లో అధికారంలోకి తప్పక వస్తాం గెలుపే ధ్యేయంగా ,జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయడమే లక్ష్యంగా కృషి చేయాలనినూతన కార్యవర్గ నియామక సభ్యుల సన్మాన సమావేశంలో మాజీ స్పీకర్ తమ్మినేని







**ఆమదాలవలస ,జ్యోతి న్యూస్ :** కూటమి పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని మాజీ స్పీకర్ ,రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం అన్నారు. వైసిపి పార్టీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ బలోపేతమే ధ్యేయంగా నియమించిన నూతన కార్యవర్గ సభ్యులను ఆయన శనివారం నాడు ఘనంగా సన్మానించారు. వీరితో పాటు వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు తో పాటు వివిధ హెూదాల్లో ఉన్న పలువురు నాయకులను ఘనంగా సత్కరించారు.అనంతరం నియోజకవర్గానికి చెందిన పార్టీ అనుబంధ సంఘాల నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి అరాచకాలు ,దౌర్జన్యాలు తప్ప చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. సూపర్ సిక్స్ హామీలతో ప్రజలకు ఆశలు చూపించి హామీలు అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచారన్నారు.భారతదేశానికి ఒకటే రాజ్యాంగం ఉందని అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగానికి తెర లేపిందన్నారు. ప్రజలను హింసించేలా రాష్ట్ర ప్రభుత్వ సాగిస్తున్న పరిపాలనను, పాలక పక్షంలో ఉండే లోపాలను ఎత్తిచూపుతో ప్రజల్లో, చైతన్యవంతం తీసుకురావాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల నేతలను వేధింపులే లక్ష్యంగా చట్టాలను ఉల్లంఘించడం సరికాదన్నారు. ఇటీవల ప్రభుత్వంలో పనిచేయటానికి పలువురు ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు ఆసక్తి చూపటం లేదన్నారు. కొందరు విఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకుంటే, మరికొందరు కేంద్ర సర్వీసులకు వలస వెళ్లిపోవడం వంటి సంఘటనలు ప్రభుత్వంలో లోపాలు స్పష్టం అవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో గత వైయస్ జగన్ ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనకు మధ్య ప్రజారంజక పాలనలో తేడాను ఎత్తిచూపుతూ ప్రజల్లో చైతన్యవంతమైన స్ఫూర్తిని నింపాలన్నారు. వైసిపి యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయటమే లక్ష్యంగా పార్టీ క్యాడర్ను సమయుత్వం చేసేలా, అనుబంధ సంఘ నేతలు పనిచేయాలని కోరారు. అప్పటివరకు బాధ్యతగల ప్రతిపక్షంగా ప్రభుత్వం సాగిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను ఎత్తిచూపాల్సిన బాధ్యత ఉందన్నారు. విజయనగరం జిల్లా వైసీపీ ప్రత్యేక పరిశీలకులు కిల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల తరఫున ప్రజా పోరాటాలుకు సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల రామారావు (లక్ష్మణరావు ) మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పాలనలో ప్రజలు అనుభవించిన రోజులను గుర్తు చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ క్యాడర్ను సిద్ధం చేసేలా అనుబంధ సంఘ నేతలు కృషి చేయాలన్నారు. పార్టీ అధికార ప్రతినిధి కోట గోవిందరావు మాట్లాడుతూ ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపటమే బాధ్యతగల ప్రతిపక్షం యొక్క పని అన్నారు. రానున్న రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు భరోసా ఇచ్చేలా ఐక్యతతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కింజరాపు సురేష్ బూర్జ ఎంపీపీ ప్రతినిధి కర్నెన నాగేశ్వరరావు మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు గుమ్మడి రాంబాబు మాజీ డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ముట్ట విజయ్ సరుబుజ్జిలు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్ పొందూరు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బాడన సునీల్ పొందూరు మాజీ మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ జిల్లా మీడియా సెల్ అధ్యక్షులు బోర నర్సు నాయుడు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో కలెక్టర్ ఎమ్మెల్యేలు కలిసి ముందడుగు

లబ్ధిదారులకు చెక్కులు, వాహనాలు, పరికరాల పంపిణీ




**బాపట్ల జూలై 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల ప్రయోజనాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులు, వాహనాలు, రుణాలు, ఉపకరణాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు.మెప్మా శాఖ ద్వారా బాపట్ల, చీరాల మండలాల్లో నలుగురు లబ్ధిదారులకు ముద్రా రుణం కింద ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ చేశారు. ప్రతి ఆటో ఖరీదు రూ.3.63 లక్షలు కాగా, రాపిడో సంస్థతో అనుసంధానించి ఒక్కొక్కరికి రూ.56 వేల ప్రోత్సాహకం కల్పించారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 646 మందికి బ్యాంకు లింకేజీ, 3686 మందికి శ్రీనిధి, 384 మందికి లక్షపతి దిదీ, 14 మందికి ఉన్నతి పథకాల కింద మొత్తం రూ.53.42 కోట్లు చెక్కుల రూపంలో అందించబడింది. అలాగే మెప్మా శాఖ ద్వారా 340 మంది స్వయం సహాయక గ్రూపులకు రూ.5.20 కోట్లు విలువైన ఎమ్మెస్ఎంఈ రుణాలు అందించబడ్డాయి.డీఎంఎఫ్ నిధుల ద్వారా వసతి గృహాల కోసం 544 సీసీ కెమెరాలు, విద్యార్థుల కోసం స్టడీ చైర్లు, పూరి మేకర్లు, బాండ్లీలు, ఆర్వో ప్లాంట్లు, వేడి నీటి గీజర్లు, టీవీలు, కూలర్లు అందజేశారు. ఈ పథకాలపై రూ.1.18 కోట్లు సాంఘిక సంక్షేమ గృహాలు, రూ.57 లక్షలు వెనుకబడిన తరగతుల గృహాలు వ్యయించారని కలెక్టర్ తెలిపారు.క్లాత్ మిత్ర, శానిటేషన్ కార్మికుల కోసం రూ.47 లక్షలతో బూట్లు, గ్లౌజులు, హెల్మెట్లు, మాస్కులు, ఏప్రాన్‌లను అందించారు. వ్యవసాయ రంగంలో మూడు గ్రూపులకు డ్రోన్లు, ముగ్గురికి పవర్ స్ప్రేయర్లు, ఒకరికి బ్యాటరీ స్ప్రేయర్ అందజేశారు. డ్రోన్ యూనిట్ ఒక్కటికి రూ.9.80 లక్షల విలువ ఉండగా, 80 శాతం సబ్సిడీ కల్పించారు. అలింకో సంస్థ సహకారంతో శారీరక ప్రతిభావంతులకు మోటార్ సైకిళ్లు, ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలను అందజేశారు. డిజిటల్ లక్ష్మి కార్యక్రమం కింద మెప్మా సిబ్బందికి బయోమెట్రిక్ యంత్రాలు, ట్యాబ్లెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, పీడీ డిఆర్డీఏ శ్రీనివాసరావు, వ్యవసాయ, పంచాయతీ, మున్సిపల్, సంక్షేమ శాఖల అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నందిరాజు తోటలో మాజీ సైనికురాలి మొదటి వర్ధంతి

మాజీ సైనికురాలు చలికొండ కృష్ణాదేవికి ఘన నివాళులు



**బాపట్ల జులై 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండలం నందిరాజు తోటకు చెందిన సీనియర్ మాజీ సైనికుడు, బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు చలికొండ వెంకట కృష్ణారావు సతీమణి స్వర్గీయ కృష్ణాదేవి మొదటి వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ .స్వర్గీయ కృష్ణాదేవి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాం. మాజీ సైనికుల కుటుంబాలు దేశానికి చేసిన సేవకు గుర్తుగా మనం ఒక్కటిగా ఉండాలి అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సైనికులు రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా 68 మీడియం రెజిమెంట్‌కు చెందిన కృష్ణారావు సన్నిహితులు జి.వి. రాఘవులు, అమ్మారావు, ఈఆర్‌కె రెడ్డి, రామారావు, జనార్ధనరావు, ప్రకాష్ రావు, రాచప్ప, నాగేశ్వరరావు, నాంచారయ్య, బుచ్చిబాబు పాల్గొన్నారు.అలాగే బాపట్ల అసోసియేషన్ ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, జాయింట్ సెక్రటరీ పీతా సారధి, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, జిల్లా ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్, సీనియర్ సైనికులు ఏమినేని తిరుపతిరావు, తోట దుర్గారావు, బక్కా రామకృష్ణా రెడ్డి, చింతా నాగేశ్వరరావు, కె. ఆంజనేయులు, రాంప్రసాద్ రెడ్డి, డి. వెంకటేశ్వర్లు, బాలా వెంకట కృష్ణారెడ్డి, తాడివాక రుక్మధర రావు, ఎం. ఏడుకొండల రావు, మునిపల్లె శ్రీనివాసరావు, లుక్కా మదన్ మోహన్ రావు, నాగేశ్, రాయపూడి శ్రీనివాసరావు, పసుపులేటి ప్రసాద్, పి. రాధాకృష్ణ మూర్తి, చింతాయపాలెం సాంబశివరావు, వుడా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత నీరు వల్ల కాదు ఫుడ్ పాయిజన్ వల్ల అస్తవ్యస్తకు గురైనరు

ప్రభుత్వంపై వైసిపి బురదచల్లే పనులు చేయడం మంచిది కాదు:
ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు జులై 5 (ప్రజా జ్యోతి):** శనివారం ఉదయం కలుషిత నీరు తాగి అస్వస్థతకు గురి అయినట్టు వస్తున్న వార్తలను తెలుసుకు న్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శిం చారు.బాధితుల ఆరోగ్యం పై సంబంధిత డాక్టర్ ని అడిగి తెలుసుకున్నారు.ఈ మెరుకు వారు మాట్లాడుతూ బాధిత రెండు రోజులు గూగూడు మొహరం పర్యటనలో నుంచి వచ్చినట్టు అక్కడ ఫుడ్ పాయిజన్ వల్ల ఇలా జరిగి ఉంటుందని తెలిపారు.అసలు మున్సిపాలిటీ నీరు తాగని వీరికి నీటి వల్ల అస్వశ్యత అయ్యారని అవాస్తవాలను ప్రభుత్వంపై వైసిపి బురద చల్లే పనులు చేయడం మంచిది కాదని తెలిపారు.ఫుడ్ పాయిజన్ వల్ల కేవలం 5 మందికే అయితే 30,40 మందికి అస్వస్థత అయినట్టు చెప్పడం అవాస్తవం.ఫుడ్ పాయిజన్ వల్ల ఆసుపత్రి పాలన వారికి పూర్తిగా కోలుకునే వరకు మంచిగా చూసుకోవాలని డాక్టర్ల కు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచించారు. మునిసిపాలిటీ నీరు వల్ల అస్వస్థత అయినట్టు వస్తున్న వార్తలు వాస్తవం కాదు. బాధిత కుటుంబాలు అసలు మున్సిపాలిటీ నీరును తాగరు. ఇది మామ్మాటికి ఫుడ్ పాయిజన్ అని వైసిపి మున్సిపల్ చైర్మన్ ఎన్ భవాని తెలిపారు.

## నేను చెప్పిందే వేదం, వినకపోతే చెక్ పవర్ కట్ చేయిస్తా

గ్రామ సర్పంచికి తెదేపా నేత గణపతి నీడ రాంబాబు బెదిరింపులు
విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేస్తున్న సర్పంచ్ ఇళ్ల లక్ష్మీచంద్రిక.



**పోడూరు, జులై 5,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**పంచాయితీ కార్యాలయంలో ఏ పని జరగాలన్న చెప్పి చేయాలంటూ గణపతి నీడి రాంబాబు నన్ను భయాందోళనకు గురిచేస్తున్నారని పండిత విల్లూరు గ్రామ సర్పంచ్ ఇళ్ల లక్ష్మి చంద్రిక అన్నారు. పోడూరు మండలం పండిత విల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయం లో శనివారం ఆమె విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణపతినీడి రాంబాబు అనే వ్యక్తి గ్రామంలో ఉన్న ఒక గ్రామస్తుడు. అతను పంచాయతీ బోర్డ్ మెంబర్ గాని,ఏ విధమైన హెూదా లేని ఒక తేదేపా పార్టీకి చెందిన వ్యక్తి అని ఆమె తెలిపారు. అటువంటి సాధారణ వ్యక్తి సర్పంచ్ అయిన నన్ను మీటింగు పెట్టకుండా పంచాయతీ కార్యకలాపాలలో కూడా రావడం లేదని నాపై అబాండాలు వేస్తూ ఒక సామాజిక వర్గ బిసి వర్గానికి చెందిన మహిళల అని చూడకుండా నన్ను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. నా మాటే వేదం, నన్ను కాదనక ఏది చేసినా నీ చెక్ పవర్ కట్ చేయిస్తానని బెదిరింపులకు గురి చేస్తున్నారు.సర్పంచ్ అనే గౌరవం లేకుండా నానా రాజకీయాలు చేస్తున్నారని ఆమె తెలిపారు.ఏదైనా మీటింగ్లో ప్రోటోకాల్ ప్రకారం నడుచుకోకుండా తనదే రాజ్యం అన్నట్లు వ్యవహరిస్తున్నారు. దీనికి పంచాయతీ సెక్రెటరీ వెంకట రెడ్డి కనసన్నల్లో జరుగుతుందని,రాంబాబుకి వస్తాసు పలుకుతున్నార ని ఆమె తెలిపారు.కూటమి ప్రభుత్వం వచ్చిన నెలకే గ్రామ పంచాయతీకి సెక్రటరీగా వచ్చిన వెంకటరెడ్డి అతను వచ్చిన దగ్గర నుండి నన్ను మా పాలక సభ్యులను పక్కనపెట్టి రాంబాబుతో కలిసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె తెలిపారు. రాంబాబు చెప్పినట్లుగా వినకపోతే చెక్ పవర్ పోతుందని బెదిరిస్తున్నారన్నారు. మేము చెప్పినట్లు వినక పోతే నీ సంగతి తేలుస్తానంటూ నువ్వు ఎలా సర్పంచ్ గా ఉంటావో చూస్తానంటూ రాంబాబు సవాల్ విసిరారని ఆమె తెలిపారు.నన్ను ప్రజలు ఎన్నుకున్నారు కాబట్టే నేను ప్రజల కోసం పనిచేస్తున్నాను,గణపతి నీడి రాంబాబు అనే వ్యక్తి కోసం నేను పని చేయట్లేదని ఆమె తెలిపారు. రాంబాబు ఎన్ని నిందలు, అసత్యాలు కల్పించినా నా పని నేను చేసుకుంటూ పోతానన్నారు. రాంబాబుకుతోడు సెక్రటరీ వెంకటరెడ్డి అతనికి వస్తాసు పలుకుతున్నాడన్నారు.నేను నా పై అధికారులకు ఫిర్యాదు చేశాను.ఎంపీడీవో, డిపిఆర్ఓ కి తెలియపరచాను. అయినా నాకు ఏ విధమైన సమాధానం చెప్పలేదు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు తెలియపరచుగా మా పార్టీ వాళ్లు చెప్పినట్లు చేయండి అని ఆయన అన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ సర్పంచ్ గా జీతాలు ఇచ్చే అధికారం తనకు మాత్రమే ఉందనే విషయాన్ని గణపతి నీడి రాంబాబు మరిచిపోయి తన సొంత డబ్బులు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు జీతాలుగా ఇస్తున్నానని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సమక్షంలో చెప్పడం ఎంతవరకు కరెక్ట్ అని అసలు పంచాయతీ కార్మికులకు జీతాలను ఇవ్వడానికి గణపతినీడి రాంబాబుకి ఏమి సంబంధం ఉందని నేను సూటిగా ప్రశ్నిస్తున్నానని అన్నారు.అంతేకాకుండా ఒక పనికి సంబంధించి రెండుసార్లు బిల్లులు పెట్టి పంచాయతీ నిధులు డ్రా చేశానని ఒక మహిళా సర్పంచ్ ని అని కూడా చూడకుండా నిజ నిజాలు తెలుసుకోకుండా నాపై జిల్లా పంచాయతీ అధికారి( డిపిఓ) కి తన పలుకుబడి ఉపయోగించి ఫిర్యాదు చేసి నన్ను అవమానపరిచే రీతిలో నా చెక్కు పవర్ ని క్యాన్సిల్ చేయించారని అయితే వాస్తవానికి మేము చేసిన రెండు పనులకి సంబంధించిన 1,8,000కి ఒకసారి, లక్ష 16 వేల రూపాయలకు ఒకసారి నిధులు డ్రా చేసామని దానికి సంబంధించిన బిల్లులు, కౌంటర్ సంతకాలు కూడా ఉన్నాయని చూపించి కావలసి వస్తే తనిఖీ చేసుకోమని సవాల్ చేశారు. అంతేకాకుండా వైసిపి కి సంబంధించిన తొమ్మిది మంది మెజార్టీ మెంబర్లను కాదని,టిడిపి కి సంబంధించిన నలుగురు మెంబర్ల మాట నెగ్గాలని పంతం పట్టి దానికి తగ్గట్టుగా మేము సూచించిన వ్యక్తిని పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడిగా తొలగించాలని పట్టుబడుతూ,వేరొకరికి ఉద్యోగం ఇచ్చారని ఇది ఎంతవరకు కరెక్ట్ అని దీనికి రాంబాబే కారణం అని,ప్రతి చిన్న విషయానికి నేను చెప్పినట్టు మాత్రమే సర్పంచ్ గా నువ్వు నడుచుకోవాలి తప్ప నీ ఇష్టం వచ్చినట్లు చేస్తానంటే ఇది వైసీపీ ప్రభుత్వం కాదని కూటమి ప్రభుత్వం అని నువ్వు గుర్తుపెట్టుకోవాలని బెదిరిస్తున్నారని ఆమె తెలిపారు.ఒక బీసీ మహిళగా, గ్రామ సర్పంచ్ గా గణపతినీడు రాంబాబుకి తలొగ్గేది లేదని అవసరమైతే తన 9 మంది మెంబర్లతో జగనన్న దగ్గరికి వెళ్లి రాజీనామా చేయడానికి అయినా సిద్ధమని తెలిపారు. పంచాయతీ కార్మికులకు నేను ఏదైనా పని పురమాయిస్తుంటే సర్పంచి చెప్పిన ఆ పని చేయొద్దని నేను చెప్పిన పని మాత్రమే చేయాలని పంచాయతీ కార్మికులను కూడా రాంబాబు బెదిరించడం నీచమని విమర్శించారు.ఈ గ్రామంలో ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్ నని గ్రామ సర్పంచిగా తీర్మానాలు ఎజెండాలు గురించి నాకు తెలియకుండా వాళ్లే తీర్మానం చేసుకొని ఆతర్వాత నాకు చెపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. .వాళ్ళు ఎన్ని కుయుక్తులు పన్నినా వాళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి వార్డు మెంబర్లు కె అనంత సత్య నాగేశ్వరరావు, టి లక్ష్మి శిరీష, కే శ్రీవాణి, పి సుమజ, కే కాంతారావు, వైఎస్ఆర్సిపి నాయకులు గుబ్బల వీరబ్రహ్మం, పోడూరు మండలం సర్పంచ్ సాంబార్ అధ్యక్షులుగుబ్బల ఉషారాణి,గెద్దాడ ఏకలవ్య, గుడాల చంటిబాబు, సర్పంచ్ రామన వీర్రాజు, చుట్టుగుళ్ళ పూర్ణిమ,తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత నీరు తాగి అస్వస్థకు గురై ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి



**గుంతకల్లు జులై 5 (ప్రజా జ్యోతి):** శనివారం గుంతకల్లు పట్టణంలోని 11వ వార్డు సాయి క్రిష్ణ హాస్పిటల్ వెనుకల నివసిస్తున్న ప్రజలు శుక్రవారం రోజున రాత్రి మున్సిపల్ అధికారులు వదిలిన మున్సిపల్ నీరు తాగటం వలన వాంతులు,విరేచనాలు, కడుపునొప్పితో బాధపడుతూ శనివారం ఉదయం గుంతకల్లు పట్టణం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చేరటం జరిగింది. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు, గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ వై నైరుతి రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లి కలుషిత నీరు తాగి ఆసుపత్రిలో చికిత్స వారిని పరామర్శించి,వారితో మాట్లాడి విషయం తెలుసుకో వడం జరిగింది.అనంతరం నేరుతి రెడ్డి మాట్లాడుతూ గుంతకల్లు మున్సిపల్ కార్యాలయంలో జరిగినటు వంటి కౌన్సిల్ సమావేశాల్లో అనేకసార్లు తాగునీరు సరిగా రావడం లేదని కలుషిత నీరు వస్తున్నాయని తెలిపిన మున్సిపల్ అధికారులు ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్ దున్నపోతుపై వర్షం కురిసిన చందంగా వ్యవహరి స్తున్నారన్నారు.గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు మున్సిపల్ చైర్పర్సన్ మున్సి పల్ వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు అందరు కూడా అనేకసార్లు ఎస్ఎస్ ట్యాంకులను పరిశీలించి నీరు వదిలిన ప్రతిసారి చెక్ చేసి మరి నీరును విడుదల చేసేవారు అన్నారు. కూటమి పర్వతం అధికారం లోకి వచ్చిన సంవత్సరం అవుతున్న ఎస్ ఎస్ ట్యాంక్ ను మున్సిపల్ కమిషనర్ గాని అధికారులు కానీ వెళ్లి పరిశీలిం చిన దాఖలాలు లేవన్నారు. ప్రజల సమస్యలు అంటే ఏమా త్రం బాధ్యత లేకుండా మున్సి పల్ కమిషనర్ వ్యవహరించ టం సిగ్గుచేటు అన్నారు. డాక్టర్లను అడిగి తెలుసుకుంటే ఇది మున్సిపల్ కలుషిత నీరు కారణంగా వీరికి వాంతులు విరోచనాలు జరిగాయని రెండు మూడు రోజుల్లో మరింత రోగులు పెరిగే అవకాశం ఉందని తెలిపారు అన్నారు.అదేవిధంగా ప్రత్యేకం గా గుంతకల్లు పట్టణంలో ప్రతిరోజు దాదాపుగా 6 నుంచి 10 కుక్క కాటు గురైన కేసులో వస్తున్నాయని వీటి పైన ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికా రులు నిర్లక్ష్యం వీడి గుంతకల్లు పట్టణ ప్రజలకు కలుషితం లేని మంచి నీటిని విడుదల చేయా లని లేని పక్షంలో ప్రజలను కలుపుకొని మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తా మని హెచ్చరించారు.ఆస్పత్రికి వెళ్లి పరామర్శించిన వారిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు ఎండిఆర్ ఖలీల్, 11వ వార్డ్ ఇంచార్జ్ వెంకటేష్,బూత్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షు లు మౌలా,యువజన విభాగం అధ్యక్షులు అబ్దుల్ బాసిత్, వాలంటరీ వింగ్ అధ్యక్షులు పవన్,బూత్ కమిటీ పట్టణ అధ్యక్షుడు జన్నే మస్తాన్,ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు వెంకటే ష్ నాయక్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నల్లప్ప, ఉపాధ్య క్షులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

లేబర్ కోడ్లను, పని గంటల పెంపును తీసుకొని రావడాని వ్యతిరేకించండి: బి.సురేష్

**గుంతకల్లు జులై 5 (ప్రజా జ్యోతి):** భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఈనెల 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయా లని ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని శనివారం న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ విడుదల చేయడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సురేష్ మాట్లాడు తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల అధికారంలో కార్మిక వర్గం మీద ఉక్కు పాదాన్ని మోపుతూ కార్మిక హక్కులను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని రావడం జరుగుతున్నది. కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారు లకు,బహుళ జాతి కంపెనీలకు ఉపయోగపడే విధంగా లేబర్ కోడ్లు ఉన్నాయి. లేబర్ కోడ్ల వలన కార్మికులు యాజమా న్యానికి కట్టు బానిసలుగా ఉండే పరిస్థితి ఉన్నది.ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటీకర ణ చేస్తూ ఉండడంతో వాటిలో పనిచేసే ఉద్యోగులు కార్మికులు అభద్రత భావంతో జీవించడం జరుగుతున్నది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ముద్దుబిడ్డ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎనిమిది గంటల పని విధానా న్ని 10 గంటలకు పెంచుతూ కార్మికులు మరింత శ్రమదోపి డికి గురే విధంగా జీవోలు తీసుకొని రావడం జరుగుతు న్నది.ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెం ట్ చేస్తామని,స్కీం వర్కర్లకు జీతాలు పెంచుతామని,ఆటో మోటార్ కార్మిక రంగానికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని,అసంఘటిత కార్మికులకు పీఎఫ్,ఈఎస్ఐ పింఛన్ మంజూరు చేస్తామని, అనేక మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కార్మికుల హక్కులకు నష్టం జరిగే విధంగా నిర్ణయాలు తీసుకుం టూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసే విధంగా చంద్ర బాబు పరిపాలన ఉన్నది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులకు ద్రోహం చేస్తూ కార్పొరేట్




కంపెనీలకు మేలు చేసే విధంగా కార్మిక విధానా లను తీసుకొని రావడాని వ్యతిరేకిస్తూ ఈనెల తొమ్మిదో తారీఖున జరిగే దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను కార్మికులు ప్రజలు కలిసి విజయవంతం చేయాలని కోరుతున్నామన్నా రు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టి యు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి,రాందాస్, ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు ,జిల్లా కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, కమిటీ సభ్యులు నారాయణ, భాష,విశ్వనాథ్, ఉషకేరి తదితరులు పాల్గొనడం జరిగింది.

# గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం మరియు ప్రభుత్వ నిర్లక్ష్యం వలన కలుషిత నీరు తాగి ఐదుగురు అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స



**గుంతకల్లు జులై 5 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం మరియు ప్రభుత్వ నిర్లక్ష్యం వలన గుంతకల్లు పట్టణంలోని 11వ వార్డు తిలక్ నగర్ ప్రజలు మున్సిపాలిటీ కలుషిత త్రాగునీరు త్రాగి శనివారం ఐదుగురు వాంతులు, విరోచనాలు తో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారని మున్సిపల్ కమిషనర్ మరియు ప్రభుత్వం పైన సిపిఎం నాయకులు మండిపడ్డారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ శనివారం 11వ వార్డ్ తిలక్ నగర్ సాయి కృష్ణ ఆసుపత్రి వెనకా నివసిస్తున్న వనజ, స్వాతి, దీపిక, గీత, భరత్ ఐదు మంది మున్సిపాలిటీ కుళాయిల ద్వారా వస్తున్న పురుగుల పట్టిన కలుషిత నీరు తాగి ప్రాణాపాయ స్థితిలో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరడం జరిగింది.ఈ విషయం తెలుసు కున్న గుంతకల్లు సిపిఎం పార్టీ బృందం వెంటనే ప్రభుత్వాసుప త్రికి వెళ్లి వారిని పరామర్శించి డ్యూటీ డాక్టర్ సల్మాన్ ని ఆ ఐదు మంది ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది. పట్టణవ్యాప్తంగా గత నెల రోజుల నుండి అన్ని ప్రాంతా లలో మున్సిపాలిటీ కొళాయిల ద్వారా వస్తున్న నీరు బురద మట్టి రంగులో నీరు రావడం, మురికి కాలువ వాసన రావడం,నీటిలో పురుగులు రావడం జరుగుతుంది. ఎనిమి ది,తొమ్మిది రోజులకు ఒక్కసా రి నీరు రావడం వలన రెండు రోజులకే నీటిలో పురుగులు పడుతున్నాయని మే నెల 26వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు సిపిఎం పార్టీ పాదయాత్ర బృందం ఆధ్వర్యం లో పట్టణంలో అనేక వార్డులు పర్యటించి కలుషిత నీటి సమస్యను అలాగే పలు సమస్యలు పరిష్కరించాలని జూన్ రెండవ తేదీన మున్సిపల్ ఆఫీసు వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి పలు వార్డుల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాల రూపంలో ఇవ్వడం జరిగింది. అయినా కూడా మున్సిపల్ కమిషనర్, మరియు నిర్లక్ష్యం వలన ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం చేయకపోవడం వలన ఈరోజు ఐదు మంది ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. దీనికి పూర్తిగా ప్రభుత్వం, మున్సిపల్ కమిషనర్ దే బాధ్యత అని హెచ్చరించారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ పట్టణ ప్రజలపై నిర్లక్ష్య వైఖరి వదిలి యుద్ధ ప్రాతిపతిన ప్రజలందరికీ సురక్షితమైన మంచినీటిని వదలాలని లేనిపక్షంలో పట్టణ ప్రజలందరినీ కలుపుకొని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు జగ్గిలి రమేష్,పట్టణ కమిటీ సభ్యులు రాము నాయక్, షబ్బీర్,సంచార జాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వై. శ్రీనివాసులు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


# వైయస్సార్ పార్టీ నూతన కార్యవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించిన

మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం .

**బూర్జ( ప్రజా జ్యోతి)** ఆముదాలవలస పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఇటీవల జిల్లా, మండలం మరియు అనుబంధ సంఘాల వివిధ హోదాల్లో వైఎస్ఆర్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నియమించిన నూతన కార్యవర్గ సభ్యులకు మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బూర్జ మండల వైయస్సార్సీపి వైస్ ప్రెసిడెంట్ గా కొంచాడా రాము, సెక్రటరీగా సిరిపురం శ్రీనివాసరావు, యువజన అధ్యక్షులుగా మామిడి శ్రీను, నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులుగా మామిడి కిరణ్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మాకు ఈ అవకాశం



కల్పించినటువంటి తమ్మినేని సీతారాం గారికి జగన్మోహన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని



చెప్పారు. వీరికి వైయస్సార్సీపి పార్టీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలా. రాంబాబుకు తలొగ్గాలా..,?

సర్పంచిగా బాధ్యతలు చేపట్టకుండా అడ్డుకుంటున్నారని మహిళా ప్రథమ పౌరురాలు ఆవేదన పంచాయితీ కార్యదర్శి నాయకులకు సహకరించి గౌరవించకుండా, వేదిలింపులకు గురి చేస్తున్నారంటూ ఆరోపణ పంచాయితీ పాలకవర్గ తీర్మానాలు, ఫిర్యాదులపై ఉన్నతాధికారులు సైతం పట్టించుకోని వైనం సాక్షాత్తు పండితవిల్లూరు పంచాయతీ కార్యాలయంలో తోటి వార్డు సభ్యులు, సర్పంచులు, గ్రామస్తులు నడుమ పాత్రికేయుల సమావేశంలో సర్పంచి ఇళ్ళ చంద్రిక ఆవేదన



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) , న్యూస్, పోడూరు జులై-5:** ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల చేత, ప్రజల వలన, ప్రజల కొరకు ప్రత్యక్షంగా ఎన్నుకోబడ్డా రాజ్యాంగబద్ధంగా కాక ఓ ప్రధాన పార్టీ నాయకుడు రాంబాబుకు తలొగ్గి నడుచుకోవాలని లేకుంటే సర్పంచి చెక్ పవర్ రద్దు చేయిస్తామని బెదిరించి వేధింపులకు గురి చేస్తున్నారని పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పండితవిల్లూరు సర్పంచి ఇళ్ల లక్ష్మీ చంద్రిక ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో తోటి వార్డు సభ్యులు, సర్పంచులు, గ్రామస్తులు నడుమ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి లక్ష్మీ చంద్రికి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఉద్దేశించిన మేరకు గ్రామ సర్పంచిగా గత నాలుగేళ్ల పాలనలో పాలకవర్గ సహకారంతో ప్రజల అవసరాలకు, సమస్యల పరిష్కారానికి అనుగుణంగా పనిచేసే భాగ్యం లభించింది అన్నారు. వెంకటరెడ్డి ఇటీవల పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి స్థానిక నాయకుడు చెప్పిన మాట విని, చేయమన్నదే చేయాలన్నా ఒత్తిళ్లు భరించలేకున్నానని వాపోయారు. చెప్పినట్లు చేయనందుకు అడుగడుగునా అవమానాలు, వేధింపులు గురవుతున్నాను అన్నారు. పంతం నెగ్గించుకునేందుకు, 20 ఏళ్లుగా పారిశుద్ధ్య కార్మికుడు వేంద్ర వెంకటేశ్వరరావును విధుల నుంచి తొలగించినందుకు అసత్య ఆరోపణలతో చెక్ పవర్ రద్దు చేయించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నాపై ఒత్తిళ్లు ఆరోపణలు వ్యతిరేకిస్తూ ఆధారాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. బీసీ మహిళా సర్పంచినని, గృహిణినని, ఎనిమిది మంది వార్డు సభ్యుల సహకారం ఉందని చూడకుండా తీర్మానాలను లెక్కచేయకుండా పెత్తందారి పాలన పండితవిల్లూరు గ్రామంలో కొనసాగుతుందని వాపోయారు. కోరి ఎన్నుకున్న గ్రామ ప్రజల పక్షాన నిలబడడమా, అసత్య ఆరోపణలకు బలికావడమా అన్న సందిగ్ధత నెలకొందన్నారు. పంచాయతీ కార్యదర్శి సహకారంతో నాయకుడు రాచరికానికి తలవగాల్సి వస్తే తోటి వార్డు సభ్యులతో కలసి సర్పంచిగా తన రాజీనామాను వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నకు రాజీనామాను సమర్పించి విధుల నుంచి వైతొలగడానికైనా సిద్ధమని అన్నారు. సమావేశంలో వార్డు సభ్యులు కొమ్మరి అనంత సత్య నాగేశ్వరరావు, తులా లక్ష్మి శిరీష, బొంతు మేరీ, సర్పంచులు చిట్టిగుళ్ల పూర్ణిమ, రామణ వీర్రాజు, గుబ్బల మహాలక్ష్మి, నాయకులు గెద్దాడ ఏకలవ్య, గుబ్బల వీర బ్రహ్మం, గుడాల చంటి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెగా పిటిఎం లో విట్నస్ అధికారి నియామక ఉత్తర్వులు రద్దు చేయాలి

యుటిఎఫ్ కడప జిల్లా శాఖ డిమాండ్

**బద్వేల్ జూలై 5 (ప్రజా జ్యోతి న్యూస్)** ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పాఠశాలలో ఈనెల 10వ తేదీ జరిగే మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం లో విట్నస్ అధికారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులే నియమించుకుని వారిచేత వీడియోలు తీయించి అప్లోడ్ చేయాలని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను తక్షణం రద్దు చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి విద్యార్థుల విద్యాభివృద్ధి మీద, పాఠశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాల మీద మాట్లాడుకోవడానికి 17 రకాల కమిటీలు, ఫోటోల అప్లోడ్ లు, విట్నస్ అధికారులు ఇంత తతంగం అవసరమా అని వారు ప్రశ్నించారు. పి.టి.ఎం. కార్యక్రమాన్ని డాక్యుమెంట్ కార్యక్రమంగా మార్చడం సరికాదని, విద్యార్థుల విద్యాభివృద్ధి గురించి చర్చించే కార్యక్రమంగా దీనిని మార్చాలని యుటియఫ్ కోరుతున్నదని వారు పేర్కొన్నారు. బోధనకు మాత్రమే ఉపాధ్యాయులను పరిమితం చేస్తామని చెప్పిన పాఠశాల విద్యాశాఖ దానికి భిన్నంగా బోధనేతర కార్యక్రమాలకు ఉపాధ్యాయులను వినియోగిస్తుందని వారు విమర్శించారు. పాఠశాల ప్రారంభమయిన నెల రోజుల లోపే యోగా పేరుతో వారం రోజులు, పి.టి.ఎం. పేరుతో మరో వారం రోజులు బోధన సమయాన్ని హరిస్తున్నారని వారు విమర్శించారు. ఒక ప్రక్క విద్యార్థుల ఔట్పుట్ కోసం పర్యవేక్షణ అధికారులు పాఠశాలలకు వస్తారని చెబుతూ మరోప్రక్క బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులని తిపుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులను బోధనకు పరమితం చేయకుండా, బోధనేతర కార్యక్రమాల పేరుతో ఒత్తిడికి గురి చేసే విధానాన్ని ఉపసంహరించు కోవాలని యుటియఫ్ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు పాఠశాల సమయంలో బోధనకు మాత్రమే ఉపాధ్యాయులను వినియోగించు కునేటట్లు చూడాలని, మెగా పి.టి.ఎం.లో విట్నస్ అధికారి నియామకాన్ని తక్షణం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇదే వైఖరితో ప్రభుత్వం ముందుకు వెళితే భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు.

# యువతికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 8 లక్షలు సాయం అందజేసిన మంత్రి రామానాయుడు.



**పోడూరు, జులై 5,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పోడూరు మండలం మట్టపర్రు గ్రామానికి చెందిన యువతి దొంతుకుర్తి కుమార చంద్ర శశి తేజకు వైద్యసాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎనిమిది లక్షల ఎల్ఓసిని మంత్రి రామానాయుడుశనివారం అందజేశారు. ఆయన్ని గ్రామానికి చెందిన శివాలయ అర్చకులు కొత్తలంక రాధాకృష్ణ తన కుమార్తె క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నందున వైద్య సాయం అందించాలనుకోరగా సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి రాజమండ్రి డెల్టా ఆస్పత్రికి ఎల్ఓసిని మంజూరు చేయించారు. తమ కుమార్తెకు వైద్యం నిమిత్తం సాయం చేసిన మంత్రి రామానాయుడుకు రాధాకృష్ణ, గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మైగాపుల శ్రీనివాసరావు, లు కృతజ్ఞతలు తెలిపారు.

# వైకుంఠపురం గ్రామపంచాయతీ నందు 2025 స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ వెరిఫికేషన్ సర్వే చేసిన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రీ చర్చ్ ఇన్వెస్టిగేటర్ పుణ్య శ్రీ

**బూర్జ (ప్రజా జ్యోతి)** శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం వైకుంఠపురం గ్రామ పంచాయతీ నందు 2025 స్వచ్ఛసర్వేక్షణ గ్రామీణ వెరిఫికేషన్ పై గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి రీచర్చ్ఇన్వెస్టిగేటర్ పుణ్య శ్రీ టీమ్ లీడర్ పర్యవేక్షణ లో సర్వే చేయడం జరిగింది. ముందుగా వైకుంఠపురం పంచాయతీ, బొడ్డపాడు గ్రామం లో అంగన్వాడి సెంటర్, స్కూల్స్ ,దేవాలయము, పారిశుధ్రత, స్వచ్ఛ సర్వేక్షన్ గురించి పరిశీలించడం జరిగింది. స్వచ్ఛ సర్వేక్షణ గురించి గ్రామస్తులతో అవగాహన కార్యక్రమం 2 అంగన్వాడి సెంటర్ల యొక్క పనితీరు మరుగుదొడ్లు వినియోగము గూర్చి, స్కూల్ పిల్లలు ఆరోగ్యం టాయిలెట్ వినియోగము, దేవాలయము దగ్గర పరిశుభ్రత విషయంపై వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగించే విధానం, బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రంపై పరిశోధన, పౌరులు యొక్క అభిప్రాయ సేకరణ. మొబైల్ ద్వారా మాట్లాడే విధానం, తడి పొడి చెత్త పై సేకరణ జరిగే విధానం. ప్రభుత్వ భవనాల దగ్గర టాయిలెట్ పనితీరు విధానం. పనితీరు విధానంపై పరిశీలించడం జరిగింది. ఈ ఫంక్షన్లలో సర్పంచ్తో మాట్లాడుతూ గ్రామస్తులతో మాట్లాడుతూ సెంట్రల్ టీం సంతృప్తిని వ్యక్తం చే చేసినట్లు సర్పంచ్ వెంకట సత్యం బొడ్డేపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్జ మండలం ఈ వో పీ ఆర్ డి, విజయ లక్ష్మి, స్థానిక సర్పంచ్ , వెంకట సత్యం, డి పి ఆర్ సి ఆర్ పి లు వై సాగర్ కుమార్, పి. మోషేష్ ప్రసాద్ ఎస్ బి ఎం కన్సల్టెంట్స్ అమ్మోజీ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి,స్వప్న సచివాలయం



సి బ్బంది ,అంగన్వాడి సిబ్బంది.ఆరోగ్య సిబ్బంది.స్కూల్ టీచర్స్ ,గ్రామ పెద్దలు వార్డ్ నెంబర్లు యువత పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి విజన్

# బాపట్ల కలెక్టర్, మంత్రుల సమీక్ష

**వర్చువల్‌గా పాల్గొన్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి ఆర్థిక, వ్యవసాయ, పరిశ్రమల రంగాల్లో సమగ్ర ప్రణాళిక పి4 విధానంలో రాష్ట్రంలోనే ముందున్న బాపట్ల జిల్లా**

**2028 నాటికి తలసరి ఆదాయం రూ.5.42 లక్షలు చేయాలన్న కలెక్టర్ మురళి లక్ష్యం వ్యవసాయంలో సేంద్రియ సాగుపై దృష్టి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం ఎమ్మెల్యేలు దత్తత తీసుకున్న కుటుంబాల అభివృద్ధికి కృషి సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమన్న ప్రజాప్రతినిధులు**





**బాపట్ల జూలై 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో ప్రతి ఏడాది 15 శాతం ఆర్థిక వృద్ధి సాధించే లక్ష్యంతో అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు. శనివారం బాపట్ల కలెక్టరేట్‌లో జరిగిన విజన్ యాక్షన్ ప్లాన్ సమీక్ష సమావేశంలో మంత్రి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. జిల్లా వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. అధునాతన సాంకేతికతను వినియోగించి మూడు పంటల విధానాన్ని ప్రోత్సహించాలన్నారు. బాపట్ల జిల్లా ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో జిడిపీలో 20వ స్థానంలో ఉందని, ప్రతీ ఏటా 15 శాతం వృద్ధిరేటుతో ముందుకు సాగాలని స్పష్టంగా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, ప్రస్తుతం తలసరి ఆదాయం 2.19 లక్షలుగా ఉందని, 2028 29 నాటికి 5.42 లక్షలుగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఇప్పుడు జిల్లా మొత్తం ఉత్పత్తి విలువ 40,649 కోట్ల రూపాయలు కాగా, లక్ష్యం 84 వేల కోట్ల రూపాయలు సాధించడం అని వివరించారు. వ్యవసాయ రంగంలో సేంద్రియ సాగు, ఉద్యాన పంటలు, పామాయిల్, ప్రత్యామ్నాయ పంటల ద్వారా ఆదాయాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బ్లాక్ బర్లీ పొగాకు వంటివాటికి ప్రత్యామ్నాయాలను ఏర్పాటుచేస్తామన్నారు. ఆక్వా సాగు, పర్యాటకం, పరిశ్రమల అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించామని తెలిపారు. శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, సుపరిపాలన తొలి అడుగులో పేదల ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకెళ్తున్నామని, రెండు కుటుంబాలను దత్తత తీసుకుని అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ, ఇతర జిల్లాలతో పోటీగా బాపట్ల జిల్లా అభివృద్ధిలో ముందంజ వేయాలని, అధికారులంతా ఒకే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. చీరాల శాసనసభ్యులు ఎం. మాలకొండయ్య మాట్లాడుతూ, బాపట్ల జిల్లా పి4 విధానంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ షాలేమ్ రాజు, జిల్లా అధికారులు, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

# హర హర వీరమల్లు నిర్మాత ఏఎం రత్నం ను మర్యాదపూర్ కూడా కలిసిన పుప్పాల సత్యనారాయణ

**తాళ్లపూడి,జూలై5, ప్రజాజ్యోతి న్యూస్** ప్రముఖనిర్మాత ,డైరెక్టర్ఆంధ్రప్రదేశ్ వాసి ఏ. ఎం. రత్నం ను హైదరాబాదులో నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గ తాళ్లపూడి మండలం రావూరు పాడు గ్రామానికి చెందిన ఆదర్శ రైతు నియోజకవర్గ కాపు కన్వీనర్ పుప్పాల సత్యనారాయణ. ఈ సందర్భంగా పుప్పాల మాట్లాడుతూ భారత దేశ చరిత్ర గురించి వివరిస్తూ త్వరలో తెరకెక్కబోయే హరిహర వీరమల్లు సినిమా మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకున్నట్లు తెలిపారు. ఇంతటి గొప్ప చరిత్ర గల చిత్రాన్ని ప్రజల ముందుకు తీసుకొస్తున్న నిర్మాత ఏ. ఎమ్ రత్నాన్ని పుప్పాలదుస్సా లువాతో సత్కరించి అభినందించారు. ఇటీవల విడుదలైన ట్రైలర్ ను ఇద్దరు కలిసి వీక్షించారు .1336నుండి 1356వరకు విజయనగర సామ్రాజ్యాన్ని విస్తరించిన హరిహర వీరమల్లు భారతదేశ గర్వించదగ్గ సినిమా అని ఈ సినిమాను భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడువీక్షంచాలనిప్రజానీకానికి పుప్పాల పేర్కొన్నారు. ఏ . ఎం రత్నం, పుప్పాల సంభాషణ సినీ చరిత్రలో ఎంతో క్రేజ్ ఉన్న పవన్ కళ్యాణ్ తో నేను ఎంతో





కష్టపడిఈచిత్రాన్నిరూపొందించడం జరిగిందన్నారు.నా 54 ఏళ్ల ఇండస్ట్రీ అనుభవంలో ఎన్నో హిట్ చిత్రాలను నిర్మించానని, సందేశాత్మక చిత్రాలు తీయడం నాకు ఆసక్తి అని అన్నారు. పవన్ కళ్యాణ్ తో సత్యాగ్రహి అనే సినిమా తీయాలని భావించా కొన్ని కారణాల వల్ల అది పట్టాలెక్కలేదు. తర్వాత వేదాళం సినిమా రీమేక్ చేయాలనుకున్నాం. అదీ జాప్యం జరిగిందన్నారు. తర్వాత క్రిష్ హరిహర వీరమల్లు గురించి చెప్పడం నేను దీన్ని పవన్ కు వివరించడం ఆయన వెంటనే ఒప్పుకోవడంచాలాసంతోషకరమన్నారు. ఒకపక్క డిప్యూటీ సీఎం గా ప్రజలకు తన బాధ్యతను నిర్వహించడం వలనఈచిత్రంఆలస్యమైందన్నారు. మా కుమారుడు జ్యోతికృష్ణ దీనికి దర్శకత్వం వహించడం జరిగిందన్నారు. అన్ని భాషల్లోనూ ఈ సినిమా విజయం సాధించాలని, ఏ.ఎం. రత్నం మరిన్ని చారిత్రాత్మక కలిగిన మంచి చిత్రాలు ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని పుప్పాల ఆకాంక్షించారు

# పాడేరు మండలంలో జోరుగా పంచాయితీ.గ్రామ కమిటీఎన్నికలనిర్వహణ.





**అనంతగిరి మండలం. జులై 5. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.పాడేరు మండలంలో జోరుగా పంచాయితీ.గ్రామకమిటీ ఎన్నికల నిర్వహణ శనివారంనాడు అబ్జర్వర్ వంతల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగాయి. పాడేరు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వర్తన నీలకంఠం. ప్రధాన కార్యదర్శిగావర్ధనవరలక్ష్మి. చింతల వీధి గ్రామ కమిటీ అధ్యక్షుడిగాగిడ్డి వెంకట రామనారాయణ. ప్రధాన కార్యదర్శిగా కిముడుసురేష్. జి.ముంచింగిపుట్టులో పంచాయతీ అధ్యక్షులు. ప్రధాన కార్యదర్శి లను ఎన్నికల్లో భాగంగా ఎన్నుకోవడం జరిగిందని అబ్జర్వర్ వి.నాగేశ్వరరావు శనివారం నాడు ప్రజా జ్యోతి దినపత్రికకు వివరాలు అందించారు. ఈ కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గంఎక్స్ ఎమ్మెల్సీ బుద్ధనాగజగదీష్. పాడేరు నియోజకవర్గం అబ్జర్వర్ఎక్స్ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి. మాజీ మంత్రి మని కుమారి. రాష్ట్ర టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు. మాజీ జిల్లా పరిషిత్ చైర్మన్ కాంతమ్మ. రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు. మాజీఎం.పీ.పీ విజయ రాణి జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు. రాష్ట్ర బీ.సీ సెల్ఉపాధ్యక్షులు గోవింద మాస్టర్. సీనియర్ నాయకులు రాము. సురేష్. దుప్పాడి వెంకటరమణ. సర్పంచ్ లక్కే పార్వతమ్మ తదితరులుపాల్గొన్నట్లు తెలిపారు.

## అధిక లోడుతో ఇసుక వెళితే చర్యలు

కలెక్టర్ పి. ప్రశాంతి హెచ్చరిక



**తాళ్లపూడి, జూలై 5, ప్రజాజ్యోతి న్యూస్** ఇసుక అధిక లోడు వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పి. ప్రశాంతి హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఇసుక ర్యాంప్ల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలంలో గల ఇసుక ర్యాంపులపై అధిక ఫిర్యాదులు వస్తున్నాయన్నారు ర్యాంప్ నిర్వాహకులు నిబంధనలు పాటించకపోతే ముందస్తుగా ఏ విధమైన నోటీసులు ఇవ్వకుండానే ర్యాంపు పర్మిషన్ను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఇసుక లారీలపై టార్పాలిన్ లేకుండా రవాణా చేస్తే జరిమానా విధిస్తామన్నారు. రోడ్డుపై ఇసుక తొలగింపు బాధ్యత ర్యాంపు నిర్వాహకులుదేనని అన్నారు

## పాడేరు మండలంలో జోరుగా పంచాయితీ.

## గ్రామ కమిటీఎన్నికలనిర్వహణ.

**అనంతగిరి మండలం. జులై 5. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.పాడేరు మండలంలో జోరుగా పంచాయితీ.గ్రామకమిటీ ఎన్నికల నిర్వహణ శనివారంనాడు అబ్జర్వర్ వంతల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగాయి. పాడేరు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వర్తన నీలకంఠం. ప్రధాన కార్యదర్శిగావర్ధనవరలక్ష్మి. చింతల వీధి గ్రామ కమిటీ అధ్యక్షుడిగాగిడ్డి వెంకట రామనారాయణ. ప్రధాన కార్యదర్శిగా కిముడుసురేష్. జి.ముంచింగిపుట్టులో పంచాయతీ అధ్యక్షులు. ప్రధాన కార్యదర్శి లను ఎన్నికల్లో భాగంగా ఎన్నుకోవడం జరిగిందని అబ్జర్వర్ వి.నాగేశ్వరరావు శనివారం నాడు ప్రజా జ్యోతి దినపత్రికకు వివరాలు అందించారు. ఈ కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గంఎక్స్ ఎమ్మెల్సీ బుద్ధనాగజగదీష్. పాడేరు నియోజకవర్గం అబ్జర్వర్ఎక్స్ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి. మాజీ మంత్రి మని కుమారి. రాష్ట్ర టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు. మాజీ జిల్లా పరిషిత్ చైర్మన్ కాంతమ్మ. రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు. మాజీఎం.పీ.పీ విజయ రాణి జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు. రాష్ట్ర బీ.సీ సెల్ఉపాధ్యక్షులు గోవింద మాస్టర్. సీనియర్ నాయకులు రాము. సురేష్. దుప్పాడి వెంకటరమణ. సర్పంచ్ లక్కే పార్వతమ్మ తదితరులుపాల్గొన్నట్లు తెలిపారు.

## ఏలేరు జలాశయం నుండి రైతులకు సాగునీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ





**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రతిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబుతో కలిసి ఏలేరు జలాశయం నుండి ఏలేరు ప్రధాన కాలువకు,తిమ్మరాజు చెరువుకు సాగునీరు విడుదల చేశారు.ముందుగా ఏలేరు నదికి శాస్త్రోక్తంగా పూజలుచేసి, గంగమ్మకు హరతులిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులు,కాలువల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా సాగునీటి కాలువలలో పూడిక తీత పనులు చేపట్టడం జరిగింది అన్నారు.అలాగే సాగునీటి కాలువలు అభివృద్ధి చేసి నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడం జరిగిందన్నారు.నియోజవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు.ప్రతి ఎకరాకు నీరు అందించాలనే లక్ష్యాలతో సాగునీటి ప్రాజెక్ట్ అభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు.అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులు,కాలువల అభివృద్ధి కోసం ప్రస్తావించడం జరిగిందని అన్నారు.2014లో అప్పటి సీఎంగా ఉన్న చంద్రబాబునాయుడు ఏలేరు గోదావరి నదులను అనుసంధానం చేయడం ద్వారా ఏలేరు పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేసే సామర్థ్యం కలిగి ఉందన్నారు.నీటి ఎద్దడి వంటి సమస్య ఉన్న రైతులు ఎప్పుడైనా తనను నేరుగా వచ్చి కలవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నేత మేడిశెట్టి బాబి,యాళ్ల జగదీష్ ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి,తోట రవి,నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,సింగిలిదేవి సత్తిరాజు,జ్యోతుల పెదబాబు, బుద్ద ఈశ్వరరావు,పలివెల శ్రీనివాస్,దనేకుల భద్రం బ్యాంకు రాజు,బస్సా ప్రసాద్, మైరాల కనకారావు,ఇరిగేషన్ శాఖ అధికారులు,జగ్గంపేట,ప్రత్తిపాడు నియోజకవర్గాల రైతులు,నీటి సంఘాల పాలక వర్గ సభ్యులు మరియు ఎన్డీఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# మేకలను దొంగలించే ముఠా అరెస్టు.

45 మేకలు స్వాధీనం..

**జూలై 5, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** మేకలను,గొర్రెలను చోరీచేసే 5గురు సభ్యుల ముఠా ను తిరుచానూరు పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 6,72,000/ విలువగల, 45 గొర్రెలు మేకలు, రెండు ద్విచక్ర వాహనాలు, ఓ కారు స్వాధీనం చేసుకొన్నారు. మంగళం ఎస్ వి సి ఈ కళాశాల వద్ద రెండు గొర్రెలను కారులో తీసుకెళుతుండగా తిరుచానూరు పోలీసులు వారిని అదుపులోనికి తీసుకున్నారు. తిరుచానూరు , చంద్రగిరి, ఆర్ సి పురం, రేణిగుంట ,ఏర్పేడు , వడమాల పేట ప్రాంతాలలో వీరు చోరీ చేసిన ఎనిమిది కేసుల్లో 45 మేకలను రికవరీ చేసారు. పట్టుబడ్డ దొంగలు ఏనుగు దాటి మణికంఠ, చల్లా మధు, అవిలాల జయ కృష్ణ, పక్కల నవీన్ కుమార్, నెన్నూరు నితిన్ లుగా గుర్తించారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.పై కేసులను చేదించడంలో కృషి చేసిన



తిరుచానూరు ఇన్స్ పెక్టర్, బి. సునీల్ కుమార్, ఎస్.ఐ.కు టి. సాయినాథ్ చౌదరి, ఈ. జగన్నాధ రెడ్డి క్రైమ్ పార్టీ సిబ్బంది వీఎన్ఎల్ ప్రసాద్, ప్రభాకర్, ప్రసాద్,హాలియమ్మ, రిటైర్డ్ ఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ స్టేషన్ సిబ్బంది లను తిరుపతి జిల్లా ఎస్.పి. హర్షవర్ధన్ రాజు అభినందించి రివార్డులను ప్రకటించడమైనది.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి:

చంద్రగిరి సబ్ డివిజన్ డిఎస్పి ప్రసాద్

**జూలై 5, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని చంద్రగిరి సబ్ డివిజన్ డిఎస్పీ ప్రసాద్ పిలుపునిచ్చారు... తిరుపతి జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన రాజు ఆదేశాల మేరకు ఈగల్స్ బృందాన్ని ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఎప్పటికప్పుడు డ్రోన్స్ ద్వారా పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల పాడుబడిన భవంతులను, నిర్మానుష్య ప్రాంతాలను డ్రోన్స్ ద్వారా పర్యావేక్షిస్తున్నప్పుడు పట్టుబడిన గంజాయి సేవించే వారికి చంద్రగిరి సబ్ డివిజన్ డిఎస్పి ప్రసాద్ శనివారం వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ యువత మత్తు జోలికి వెళ్లకుండా తమ బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన రాజు పర్యవేక్షణలో రాబోయే కాలంలో ఈగల్స్ టీం తమ సేవలను మరింత విస్తృతం చేస్తుందని



అన్నారు. మత్తు పదార్థాలకు బానిస అయిన వారిని రీ హ్యాబిలేషన్ సెంటర్కు పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ ఎస్సై సాయినాథ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# డీఆర్‌యూసీసీ సభ్యులు జక్కంపూడి కుమార్ వెల్లడి.

నర్సాపురం - తిరువన్నమలై (అరుణాచలం) కు జూలై 9నుండి ప్రత్యేక రైలు.

**పాలకొల్లు.ప్రజాజ్యోతి రిపోర్టర్. కొట్టి రామం. జూలై.5** తిరువన్నమలై (అరుణాచలేశ్వర స్వామి దర్శనం)కు నర్సాపురం నుండి జులై 9నుండి ప్రత్యేక రైలు నడపడానికి దక్షిణ మధ్య రైల్వే ఉత్తర్వులు జారీ చేసినట్లు .దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ డీఆర్‌యూసీసీ సభ్యులు జక్కంపూడి కుమార్ శనివారం వెల్లడించారు. ఈ రైలు సేవ ప్రారంభం కావడం వెనుక పాలకొల్లు చాంబర్ ఆఫ్ కామర్స్, అరుణాచలేశ్వరుని భక్తులు, ప్రముఖ వ్యక్తుల వినతులు, కీలక పాత్ర వహించాయని ఈ అంశాన్ని కేంద్రంలో ముందుకు తీసుకెళ్లిన కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ గారి సహకారం తోడు అయ్యిందని ఆయన తెలిపారు. 07219 (యన్. ఎస్ - టి యన్ ఎమ్) నంబరు ప్రత్యేక రైలు ప్రతి బుధవారం (8 వారాలు) మధ్యాహ్నం 1 గంటకు నర్సాపురం నుంచి బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 5 గంటలకు తిరువన్నమలైకి చేరుకుంటుంది. 07220 (టి యన్ ఎమ్ - యన్ ఎస్) తిరుగు ప్రయాణంగా గురువారం (8 వారాలు) ఉదయం 11 గంటలకు బయలుదేరి శుక్రవారం ఉదయం 3 గంటలకు నర్సాపురానికి చేరుకుంటుందన్నారు. ఇది మన రాష్ట్రం నుంచి అరుణాచలం వెళ్లే తొలి ప్రత్యేక రైలు కావడం గర్వకారణమని ఇది మనందరి కృషికి లభించిన ఫలితం అని కుమార్ తెలిపారు. ఈ రైలు నర్సాపురం, పాలకొల్లు, భీమవరం, ఆకివీడు, ఒంగోలు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి వంటి ప్రముఖ స్టేషన్లకు సేవలందిస్తూ, భక్తులకు ఎంతో సౌకర్యాన్ని కలిగించనుందని ఈ అవకాశాన్ని కల్పించిన దక్షిణ మధ్య రైల్వే అధికారులకు, కేంద్ర సహాయ మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ గారికి, విజయవాడ డివిజన్ డీఆర్ఎం గారికి, జి.యమ్ గారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని రైలు సదుపాయాలు అందించేందుకు నేను నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ ప్రత్యేక రైలు సేవ గురించి అరుణాచలేశ్వరుని దర్శనానికి వెళ్లే భక్తులందరూ తమ తోటి



వారికి సమాచారం తెలియజేయాలని జక్కంపూడి కుమార్ కోరారు.

# సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి తుడా నిధులు కేటాయించండి..

తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని కోరిన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం..

**జూలై 5 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** సత్యవేడు నియోజకవర్గ పరిధిలో తుడా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని కోరారు. శనివారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. తుడా పరిధిలో ఉన్న సత్యవేడు నియోజకవర్గంలో అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం తుడా నిధులను వెచ్చించాలని కోరారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ స్పందిస్తూ సత్యవేడు నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు తాము సిద్ధంగా మన్నామని ప్రతిపాదనలతో వస్తే నిధుల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. క్రింది స్థాయి నుంచి పైకి వచ్చిన యువకుడు డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా చైర్మన్ గా రావడం సంతోషంగా ఉందన్నారు ఎమ్మెల్యే



ఆదిమూలం. దివాకర్ రెడ్డి హయాంలో తుడా మరింత అభివృద్ధి చెందుతుందని అయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జూలై 9 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..

సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ఈశ్వర్ రెడ్డి భవనం నందు సిఐటియు కార్మికులతో సమావేశం

**ప్రజా జ్యోతి పత్తికొండ** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై తీసుకున్న వ్యతిరేక విధానాలపై జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పత్తికొండ పట్టణంలోని స్థానిక మాజీ ఎమ్మెల్యే ఎర్రగుడి ఈశ్వరెడ్డి భవనం నందు సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి డి. గోపాల్, పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులువెంకటేశ్వర్ రెడ్డి, దస్తగిరి, ఎం. రవిచంద్ర, పాల్గొని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని వీటి రద్దు కోసం జరిగే దేశవ్యాప్త సమ్మెలో సిఐటియు ప్రజాసంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల నాయకులు. ప్రజానాట్యమండలి నాయకులు రమేష్, ఆటో



వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకర్, కాసిం, జయ, డివైఎఫ్ఐ నాయకులు డి. అలిపిర, , భవన నిర్మాణ సంఘం నాయకులు దుర్గ, , మంజు, వివో ఏ సంఘం నాయకులు బ్రహ్మయ్య, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంలో వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలు

ముఖ్య అతిథులుగా పాల్గొన్న సుంకర. వెంకటరెడ్డి

**పోలవరం న్యూస్ జూలై 4** పోలవరం మండలం శుక్రవారం నూతన గూడెం కమిటీ ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగ 78వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, జనసేన మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని,సీనియర్ నాయకులు కొణతాల ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు పాదం. ప్రసాద్, కరిబండి నాగరాజులు, కుంచె. దొరబాబు, జల్లేపల్లి. రాజా, ఆకుల. రాజా, సిద్ధన. వెంకటరత్నం, సిద్ధన. బ్రహ్మాలు, సిద్దన. చిన్న రాంబాబు,కొనత ల.సురేష్, జల్లేపల్లి. వీరబాబు,కోరా. రమేష్, జల్లేపల్లి. సతీష్, పసుపులేటి. పాపారాయుడు, కామిశెట్టి. మురళి, పాల్గొన్నారు. పలువురు నాయకులు ఆయన అందించిన సేవలను స్మరించు కున్నారు.ఈ కార్యక్రమంలో నూతన గూడెం యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగుకార్యక్రమంలో పెండేకలఆర్ యస్ లో క్లస్టర్ సిక్స్

తెలుగుదేశం పార్టీమండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు



**ప్రజా జ్యోతి తుగ్గలి** పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ గారి ఆదేశాల మేరకు ఈరోజు పెండేకలఆర్ యస్ లో క్లస్టర్ సిక్స్ సంబంధించినటువంటి క్లస్టర్ ఇంచార్జ్, లుయూనిట్ చార్జిలు, భూతి ఇంచార్జీలు తో పెండేక ఆర్ య స్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీమండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి మన ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధిపనులు ప్రజలకు వెళ్లి వివరించుట గురించి ది ష నిర్దేశము గురించి తెలియజేయడం జరిగిది అదేవిధంగా పెండేకల ఆర్ యస్ లో డోర్ టు డోర్ తిరిగి ప్రభుత్వం యొక్క ప్రజలకు ఇచ్చినటువంటి సంక్షేమ ఫలితాలను వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ఎద్దుల దొడ్డి శ్రీనివాసులు మసాల శ్రీనివాసులు యూనిట్ ఇన్చార్జిలు రాంపల్లి శ్రీనివాసులు,చాంద్ బాషా, పైడ్రాయి రాము, భూతి ఇంచార్జ్ లు పెండేకల్లు మాజీ సర్పంచ్ బర్మా విరేష్, రజాక్ కోతి కొండఅయ్యన్న మై రాముడు తదితర నాయకులు పాల్గొన్నారు

## జిల్లా వ్యాప్తంగా నూతన కేజీబీవీ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని ప్రాజెక్టు డైరెక్టర్ కి వినతి



**గుంతకల్లు జులై 5 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పేద మధ్య తరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా నూతన కస్తూరిబా గాంధీ విద్యాలయాలు (కేజీబీవీ) ఏర్పాటు చేయాలని,విద్యాలయలలో సమస్యలను పరిష్కరించా లని,ధర్మా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్షణ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు కార్యదర్శి కి డి.దేవానంద రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో వ్యవసాయ మరియు రోజువారి కూలి పనులు చేసుకునేటువంటి కుటుంబాలకు చెందిన ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పిల్లలు చదువులు చదువుకోవడానికి చాలా ఇబ్బందులకు గురవుతు న్నారని,జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కస్తూరిబా గాంధీ విద్యాలయాలలో చేరుదాము అనుకుంటే సీట్లు భర్తీ కావడంతో ప్రతి సంవత్సరం విద్యార్థులకు అడ్మిషన్లు సీట్లు సరిపోక ఇబ్బందులు పడుతూ చదువులు మానేసుకుంటు న్నారని, కావున జిల్లా వ్యాప్తంగా నూతనంగా కస్తూరిబా గాంధీ విద్యాలయా లు ఏర్పాటు చేసి విద్యార్థులు విద్యకు దూరం కాకుండా వారికి చదువుకునే అవకాశా లు కల్పించాలని దేవానంద రెడ్డిని కోరారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ ఒప్పంద కార్మికులకు వేతనాలు పెంచాలి

ఏఐటీయూసీ



**బద్వేల్ జూలై 5 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఈరోజు మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి మేలు చేయలేదని వారన్నారు, మున్సిపాలిటీలో అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు, అలాగే జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచి ఇవ్వాలని కోర్టు నిర్ణయాల మేరకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాసరాజు, నరసింహులు, నరసయ్య, ఆదినారాయణ, దేవా, వై వెంకటరమణ, హరి, శ్రీనివాసులు తదితర కార్మికులు పాల్గొన్నారు,

# అకడమిక్ కన్సల్టెంట్ల సమీక్ష బోధనలో నాణ్యతను పెంచుతుంది

యస్వీయూ ఉపకులపతి

**జూలై 5 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం జూలై 1 నుండి జూలై 5, 2025 వరకు యస్వీయూ వైస్-ఛాన్సలర్ ఛాంబర్స్‌లో వర్కింగ్ అకడమిక్ కన్సల్టెంట్ల విద్యా పనితీరు సమీక్షను నిర్వహించింది. ఈ సమీక్ష ఐ/సి వైస్-ఛాన్సలర్ ఆచార్య సిహెచ్. అప్పారావు అధ్యక్షతన, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. భూపతి నాయుడు, కన్వీనర్ గా విషయ నిపుణులు , సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ మరియు విభాగాధిపతుల సమక్షంలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి 19.06.2025 నాటి లెటర్ నంబర్ ఏ పీ ఎస్ హెచ్ ఈ - యూనివిఎస్-సి1-999-కాంట్రాక్ట్ టీచర్స్/2025 ద్వారా జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమం చేపట్టబడింది. ఈ ఉత్తర్వులు కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల విద్యా పనితీరును క్రమం తప్పకుండా మూల్యాంకనం చేయవలసిన అవసరాన్ని నొక్కి చెబుతుంది. ఉన్నత విద్యలో కాంట్రాక్ట్ నియామకాలకు సంబంధించి గౌరవనీయులైన సుప్రీంకోర్టు మరియు హైకోర్టు నిర్దేశించిన యుజిసి మార్గదర్శకాలు, చట్టపరమైన సూత్రాలు కూడా ఈ ఆదేశం అనుగుణంగా ఉన్నాయి. సమీక్షా ప్రక్రియలో భాగంగా, వివిధ విభాగాలకు చెందిన విద్యా సలహాదారులు నిపుణుల బృందం ముందు అకడమిక్ కన్సల్టెంట్స్ తమ బోధనా సామర్థ్యాలను,విద్యా నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ సమీక్ష విద్యా సలహాదారులు తమ నైపుణ్యాలను అప్‌గ్రేడ్ చేసుకోవడానికి, ఆధునిక బోధనా పద్ధతులను అవలంబించడానికి ,ఉన్నత విద్య ప్రమాణాలకు అనుగుణంగా ఉండటానికి ఒక ప్రేరణాత్మక వేదికగా కూడా పనిచేస్తుంది. రోజు వారీగా అకడమిక్ కన్సల్టెంట్ల సమీక్ష ఈ విధంగా సాగింది. 01.07.2025 11 విభాగాలు - 41 అకడమిక్ కన్సల్టెంట్లు 02.07.2025 07 విభాగాలు - 43 అకడమిక్ కన్సల్టెంట్లు 03.07.2025 06 విభాగాలు - 60 అకడమిక్ కన్సల్టెంట్లు 04.07.2025 11 విభాగాలు - 47 అకడమిక్ కన్సల్టెంట్లు 05.07.2025 13 విభాగాలు - 50 అకడమిక్ కన్సల్టెంట్లు వారం రోజుల పాటు జరిగిన సమీక్షా సెషన్లలో



241 అకడమిక్ కన్సల్టెంట్లతో 48 విభాగాలు చురుకుగా పాల్గొన్నాయి .మొత్తం ప్రక్రియ ప్రత్యక్ష వీడియో రికార్డింగ్‌లతో సజావుగా ,పారదర్శకంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతమయ్యేలా చేయడంలో పాల్గొన్న వారందరికీ, నిపుణులకు ,పరిపాలనా బృందాలకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

వరదయ్య పాలెం లో కరపత్రాల విడుదల
లేబర్ కో డ్ ల ను రద్దు చేయాలి
8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి
కార్మిక వర్గ సత్తాను చాటుదాం

**జూలై 5 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** స్కీం వర్కర్లకు కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి - -వరదయ్య పాలెం లో ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని అందుకు అనుసరించాల్సిన వ్యూహం కోసం ఏఐటీయూసీ సత్యవేడు నియోజక వర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం వరదయ్య పాలెం మండల కార్యాలయంలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి గారు హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మె తిరుపతి జిల్లాలో ముఖ్యంగా వరదయ్య పాలెం లో కార్మిక సత్తా చాటాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరిం చాలని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మరియు ముఖ్యంగా 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం తిరిగి పునరుద్ధరిస్తామని కూటమి నేతలు ఇచ్చిన వాగ్దానం వెంటనే అమలు పరచాలని అందుకు వరదయ్యపాలెం నుండే శ్రీకారం చుడతామని అందుకోసం వరదయ్యపాలెంలో త్వరలో భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిపి సమస్యలను గుర్తించి కోరికల పత్రం తయారు చేసి డి సి ఎల్ కార్యాలయం వరకు వచ్చి సమస్యల పరిష్కారం కు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అందుకు వరదయ్యపాలెంలోని భావన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున సిద్ధపడాలి అని ఆయన పిలుపునిచ్చారు " 4 లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మికులకు ఉరి తాల్లే " ఈ లేబర్ కోడ్ లు అమలులోకి వస్తే ఎనిమిది గంటల పని విధానం రద్దయి 10 నుండి 12 గంటలు పనిచేయవలసి వస్తుందని సంఘం పెట్టుకునే హక్కు ను కార్మిక వర్గం కోల్పోతారని సమ్మె చేసే హక్కును కార్మిక వర్గం వదులుకోవాల్సి వస్తుందని కార్మిక శాఖను నిర్వీర్యం చేసి బేరసారాలు ఆడుకునే హక్కును కార్మిక వర్గం వదులుకోవలసిన పరిస్థితిలు వస్తున్నాయని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు సార్వత్రిక సమ్మె....ఈ సమ్మెలో కార్మిక వర్గం సత్తా చాటాలని వరదయ్య పాలెం లో కార్మిక వర్గం కథలాలని వారు అన్నారు " రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేఖ విధానాలు నశించాలి " అలాగే రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని సాహసం మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ క్యాబినెట్ చేపట్టిందని నరేంద్ర మోడీ మెప్పు కోసం పెట్టుబడిదారుల ను సంతోష పరచడంలో భాగంగా కూ టమి క్యాబినెట్ ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటలకు పైగా పని చేయాలి అని తీర్మానం చేయడం ఏమిటని.. అలాగే మహిళ కార్మికులతో వారి అనుమతితో సంబంధం లేకుండా రాత్రి షిఫ్టులలో పనిచేయాలని క్యాబినెట్ తీర్మానం చేయడం అంటే బ్రిటిష్ వారి కన్నా కార్మిక వర్గానికి ద్రోహం చేయడమేనని తెలుగు మహిళా కార్మికులను అవమాన పరచడమేనని అలాగే రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లలో పనిచేస్తున్న లక్షలాదిమంది కార్మికులకు వర్తించేలా వెంటనే జీవోను విడుదల చేయాలని.. ఇప్పుడు సంక్షేమ పథకాలకు వీరికి వర్తించటం లేదని ఆ రకంగా అన్యాయం జరుగుతుందని కనీస వేతనం 26 వేలు ఇవ్వక సంక్షేమ పథకాలు అమలుపరచకుండా కార్మికులకు కూటమి ప్రభుత్వం తీవ్రమైన ద్రోహం చేస్తోందని.. ఎన్నికలలో సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏమైందని మహిళలకు ఉచిత బస్సు ఏమైందని మహిళలకు ఆసరా లేకుండా పోతుందని రాష్ట్రంలో కుర్చీ కోసం కొట్లాట అధికారం కోసం ఆరాటం తప్ప కార్మికులకు యువకులకు



నిరుద్యోగులకు మహిళలకు ఓటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసింది ఏమీ లేదని అలాగే ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉపాధి హామీ చట్టం రక్షణకై అలాగే పంటలకు గిట్టుబాటు ధరలపై జరుగుతున్న జూలై 9 వ తారీకు జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతంతో ఏఐటియుసి నాయకులు మనం ముందుండాలని కృషి చేయాలని అందులో భాగంగా ఉండాలని అందుకోసం ఏఐటీయూసీ కార్యకర్తలు కార్మిక వర్గాన్ని సమీకరించి 9వ తేదీన జరిగే ప్రదర్శనలు నిరసనలలో పెద్ద ఎత్తున పాల్గొనేలా చేయాలి అని వారు పిలుపునిచ్చారు స్కిమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని ఏడాది గడుస్తున్న సమస్యలు ఇంకా తీయడం లేదని మునిసిపల్ పంచాయతీ కార్మికులకు న్యాయం జరగాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అందుకోసం సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం కదలి రావాలి అని 6 వ తేదీన జరిగే బైక్ ర్యాలీలలో 9వ తేదీన జరిగే నిరసన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం కదలి రావాలని సమావేశం తీర్మానం చేయడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ నాయకులు చంద్ర. ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు వాణి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోటేశ్వరరావు సిద్దులయ్య. సుబ్రహ్మణ్యం. మరియు ఏఐటీయూసీ నాయకులు ఎనర్జీ ఎంప్లేయస్ యూనియన్ నాయకులు సుధీర్ బాబు సీనియర్ నాయకులు దొరస్వామి కృష్ణమూర్తి. హైమావతి దామోదరం సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై పోరాటాలే శరణ్యం

డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

**బద్వేల్ జూలై 5 (ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు శూన్యమని పాత్రికేయుల సమావేశంలో వారన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ ఎన్నో ఆశలతో రాష్ట్రంలోని యువతి, యువకులు టిడిపి కూటమి ప్రభుత్వాన్ని భుజాన వేసుకొని గత ఎన్నికల్లో గెలిపించాలని, వయస్సు మించిపోతున్న ఉపాధి లేక అల్లాడిపోతున్న నిరుద్యోగుల్లో కసి 2024 ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపించిందని, గడిచిన ఏడాదిగా రోజు వార్తాపత్రికల్లో బాబు గారు చెప్పే ఉపాధి నిరుద్యోగుల వరకు రావడం లేదని, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, స్కిల్ సెంటర్ వంటి హామీలు అమలుకు నోచుకోలేదని, నిరుద్యోగ యువత ఆశలన్నీ నీరు గారి పోయాయన్న ఆందోళన నిరుద్యోగుల్లో మొదలైందని తెలిపారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ 20 లక్షల ఉద్యోగాలని ప్రచారం చేసిన పార్టీలు నేడు అధికారం చేపట్టాయని గత ప్రభుత్వం ఇచ్చిన ఎ పి పి ఎస్ పి నోటిఫికేషన్ లకు ఇప్పటికీ పరీక్షలు పూర్తి చేయలేదని, కానిస్టేబుల్ నియామకాలు పెండింగ్లోనే కొనసాగుతున్నాయని, తొలి సంతకం పెట్టిన డీఎస్సీ పరీక్ష నిర్వహించడానికి ఏడాది కాలం దాటిందని, గతంలో లేనివి పూర్తి చేయలేదు సరి కదా ఈ కాలంలో దాదాపు మూడు లక్షల ఉద్యోగాలను సైతం కూటమి ప్రభుత్వం ఊడగొట్టిందని, ఖనిజాభివృద్ధి సంస్థలో రెండు ధపాలుగా 185 పోస్టులు, సంచార పశు ఆరోగ్య శాఖలో 1,962 ఉద్యోగాలు, రైస్ వాహనాలు ఎండీయూ వాహన డ్రైవర్లు 9,260, హెల్పర్లు 18,000, లిక్కర్ షాప్ సూపర్వైజర్లు 3,500, సేల్స్ మెన్స్ 12,363 మంది, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక దాదాపు 2.50 లక్షల మంది వార్డు, గ్రామ వాలంటీర్లను త్రిశంకుస్వర్గంలో పెట్టి పెండింగ్ వేతనాలు సైతం కూడా ఇవ్వలేదని, రేషనలైజేషన్ పేరుతో గ్రామ, వార్డు సచివాలయాల్లో 25 వేల ఉద్యోగాలు కుదిస్తున్నారని మొత్తంగా ఒక్క ఉద్యోగం కూడా కల్పించకుండా పై ఉద్యోగాలన్నీ తొలగించిన ఘనత కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. ఉపాధి కల్పించాలన్న స్పృహ టిడిపి కూటమి ప్రభుత్వానికి ఉంటే రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు ఎన్ని అన్న అంశంపై ఒక్కసారి అన్న రివ్యూ చేసేవారని, సచివాలయాల్లో 25 వేల ఉద్యోగాలు కుదించేవారు కాదని, దీనిని బట్టి నిరుద్యోగ



యువతకు ఉద్యోగ కల్పన మీద ఈ కూటమి ప్రభుత్వానికి శ్రద్ధ ఏమాత్రం ఉందో అర్థం చేసుకోవాలని, గత ప్రభుత్వం మోసం చేసిందని, యువత ఈ ప్రభుత్వాన్ని భుజాన వేసుకొని మరి గెలిపించి ఏడాది దాటుతున్న నిరుద్యోగులకి ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చ లేదని, నిరుద్యోగులకి వయోపరిమితి పెరుగుతూ, ఉద్యోగ ప్రిపరేషన్కు అప్పులు పెరుగుతున్నాయి తప్ప ఫలితం రావడంలేదని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలుకై పోరాటాలే సరైన మార్గమని నిరుద్యోగ యువతీ, యువకులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో విస్తృతంగా పర్యటన

పారిశుధ్యం ,మంచినీటి ట్యాంకు పరిశీలన

**పొందూరు,ప్రజా జ్యోతి న్యూస్:**
పొందూరు మండలం తండ్యాం, మల్కాం గ్రామాలలో ఎంపిడిఓ మన్మథ రావు సిబ్బందితో విస్తృతంగా పర్యటించారు. ఈ మేరకు ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీటితో పాటు గ్రామంలో పారిశుద్ధ్యం , మంచి నీటి ట్యాంక్ పరిశీలించారు. పస్తుశుద్ధ్య పనులు చేపట్టి అనంతరం గ్రామస్తుల సమక్షంలో మంచి నీటి ట్యాంక్ లోని నీటి నాణ్యతను పరిశీలించారు. ఫ్లోరైడ్ శాతాన్ని పరిశీలించి ప్రజలకు వివరించారు. బ్లీచింగ్ ,క్లోరినేషన్ వంటి పనులను




చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం , సర్పంచ్ ప్రతినిధి కిలారీ భాస్కర



రావు ,తదితరులు పాల్గొన్నారు

## 12 మంది పేకాట రాయులుళ్ల అరెస్ట్



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో ఉదయం 11 గంటల సమయంలో జొన్నగిరి గ్రామము చెరువు కట్ట కింద కంప చెట్లల్లో జొన్నగిరి గ్రామానికి చెందిన నారాయణస్వామి, శ్రీనివాస్ రెడ్డి, మరియు 10 మంది వ్యక్తులు పేకాట ఆడుతున్న వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 5,320/- డబ్బులు సీజ్ చేసి అందరి పైన కేసు నమోదు చేయడమైనది జొన్నగిరి ఎస్సై ఎన్ సి మల్లికార్జున తెలిపారు ఎవరైనా జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో పేకాట గాని, మట్కా గాని ఆడినట్లయితే జొన్నగిరి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా ప్రజలకు తెలపడం అయినది. సమాచారం ఇచ్చినటువంటి వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచబడుతుంది. జొన్నగిరి ఎస్సై ఎన్ .సి .మల్లికార్జున తెలిపారు.

## డిగ్రీ కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో స్థానిక డిగ్రీ కళాశాల ఆవరణలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్ మధుసూదన , ఎన్.ఎస్.ఎస్ యూనిట్ కో ఆర్డినేటర్ దామోదర్ రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పిచ్చి మొక్కలు పెరగకుండా ఎటువంటి కీటకాలు చేరకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భోధన , బోధనేతర సిబ్బంది , విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు..

## సబ్సిడీ పై రైతులకు యూరియా పంపిణీ



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** రైతులకు ప్రతిష్ఠాత్మకంగా సబ్సిడీపై అందిస్తున్న యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పొందూరు మండలం గోకర్ణ పల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతాంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా సబ్సిడీ పై రైతులకు ఎరువులను అందించడం ద్వారా ఖర్చు తగ్గి ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. తక్కువ ధరకే ఎరువులు లభించడం వల్లన రైతులు తమ పంట పొలాల్లో అవసరమైన మేరకు ఎరువులు వినియోగించి అధిక దిగుబడి పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వర రావు, మాజీ సర్పంచ్ చక్రధర్ రావు ,రంగ,నీటి సంఘ అధ్యక్షులు గురుగుబెల్లి రామారావు ,రైతులు పాల్గొన్నారు.

## భక్తులకు జగన్నాధుని దర్శనం





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా పొందూరు మండల కేంద్రంలో కోదండ రామస్వామి ఆలయంలో కొలువుదీరిన బలరామ , సుభద్ర సహిత జగన్నాధుని దర్శకానికి భక్తులు తరలివచ్చారు. శనివారం కావడంతో ప్రధాన అర్చకులు తాడేపల్లి పార్వతీపురం విశ్రాంతి అధ్యక్షులు గోపాల కృష్ణమాచార్యులు ,కోదండ రామ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాథ ఆచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు,మంగళ హారతులు నిర్వహించారు. భక్తులు వేకువజాము నుండి ఆలయ ప్రాంగణం చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

# మురళి రెడ్డి కళ్యాణ మంటపంలో టిడిపి కార్యకర్తల క్రమశిక్షణ సమావేశం



**ప్రజా జ్యోతి ఆస్పరి** టిడిపి కార్యకర్తలు క్రమశిక్షణతో నడుచుకుంటారని,పార్టీలో విభేదాలు వీడి సమిష్టిగా ముందుకు పోదామని టిడిపి రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు,జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,ఎంపీ బస్తిపాటి నాగరాజు,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మలు పిలుపునిచ్చారు.శనివారం సూపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆస్పరిలో మండల కన్వీనర్ పరమారెడ్డి అధ్యక్షతన స్థానిక మురళి రెడ్డి కళ్యాణ మంటపంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందుగా టిడిపి రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు ,జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,ఎంపీ బస్తిపాటి నాగరాజు ,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మకు నాయకులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో విభేదాలు సరిదిద్దడానికే ప్రోగ్రాం కో ఆర్డినేటర్లగా నియమిచారన్నారు .ఆలూరు నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే వేదవతి ప్రాజెక్టు పూర్తి చేసుకొని తాలూకాకు త్రాగునీరు తీసుకురా.30 సంవత్సరాలు గా ఆలూరులో టిడిపి ఎమ్మెల్యే గెలవలేక పోతున్నాడు అంటే వర్గాలుగా విడిపోవడం,నాయకుల లోపాల వల్లే అన్నారు. ఆలూరులో టీడీపీకి కంచుకోట అయినప్పటికీ వర్గ పోరు వల్ల గెలవలేక పోతున్నారని తెలిపారు.రాబోయే 2029 ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు మరింతగా కష్టపడి టిడిపి ఎమ్మెల్యేను గెలిపించుకునే దిశగా ముందుకు సాగుదాం అన్నారు.స్థానిక ఎన్నికలలో వార్డు మెంబర్ నుండి జిల్లా చైర్మన్ వరకు టిడిపి నాయకు లే గెలిచేలా పనిచేయాలని సూచించారు.బొజ్జమ్మ మాట్లాడుతూ ఆస్పరి మండల పరిధిలోని జోహరపురం గ్రామంలో మంచినీళ్లు లేక వర్షపు ఒండు నీళ్ళే తాగుతున్నారని ఆ గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని జిల్లా ఇన్చార్జ్,ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు.ఈ నెల 11 న ఆస్పరిలో కార్యకర్తలు,బూత్ లెవెల్ సమావేశం ఉంటుందని గ్రామ,మండలంలో ఎవరికి ఏలాంటి సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సర్పంచులు ,ఎంపిటిసి లు,మాజీ ఎంపీపీలు,జడ్పిటిసి లు ,సొసైటీ చైర్మన్లు ,డైరెక్టర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పామిడి మండలంలో సిదల వ్యవస్థలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ హాస్టల్ మరమ్మతులు







వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని నాశరికమైన పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పైన వెంటనే చర్యలు తీసుకోవాలి

**ప్రజా జ్యోతి జిల్లా ఇన్చార్జి బ్యూరో సుబ్బు** లిపామిడి మండలంలో సాంఘిక సంక్షేమ హాస్టల్ ను పరిశీలించిన ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వి.వినోద్ పామిడి మండలం:-అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈరోజు గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ హాస్టల్ ను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వి.వినోద్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్ మరమ్మతుల కోసం కూటమి ప్రభుత్వం దాదాపుగా 19 లక్షల రూపాయలు కేటాయిస్తే ఇక్కడ చూస్తే రంగులతో అలంకరించి మేకప్ చేసి లాగా గత రెండు నెలలుగా వర్క్ చేస్తూ ఇప్పుడు పూర్తి అవ్వడం చూసుకుంటూ ఉంటే రెండు నెలలకే సిమెంట్ ఫ్లోరింగ్ అంతా కూడా సీల్ పోయి కాంపౌండ్ వాళ్ళు సగం లో నిలబెట్టేసి హాస్టల్ లో ఇంత దుర్మానంగా చేస్తే జిల్లా అధికారులుకు దున్నపోతు మీద వాన కురిసినట్లు ఉంది అదే విధంగా దాదాపుగా మూడు సంవత్సరాల నుండి వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని నాసరికమైన పనులు చేసి వదిలేసిన కాంట్రాక్టు పైన కూడా వెంటనే చర్యలు తీసుకోవాలి అదేవిధంగా ఇప్పుడు ఎవరికైతే కూటమి ప్రభుత్వం 19 లక్షల రూపాయలు విడుదల చేసి మరమ్మతుల్లో అన్ని అయ్యేవిధంగా చూడమని ఇచ్చినటువంటి కాంట్రాక్టర్ పైన కూడా వెంటనే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పామిడి మండలంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ వసతిగృవాన్ని జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అధికారులు వచ్చిపరిశీలించాలని తెలియజేస్తున్నాము లేని పక్షంలోనూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకి శ్రీకారం చుడుతామని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పామిడి మండల నాయకులు ఫయాజ్,ఆసిఫ్, సల్మాన్,హర్షిత్, నరేంద్ర తదితర నాయకులు పాల్గొనడం జరిగిందిలి

# కన్న కొడుకుల కంటే మాకు మూడు పూటలా అన్నం అందేలా పింఛన్ అందిస్తున్న నారా చంద్రబాబునాయుడు అంటేనే ఇష్టం:

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంతో అవ్వ తాతలు

**గుంతకల్లు జులై 5 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు ఏడాది కార్యక్రమం లో భాగంగా నాలుగవ రోజు గుంతకల్లు మండల జి కొట్టాల గ్రామం నందు పర్యటించి ఈ సంవత్సరం కాలం లో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించారు.ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ 3000 వేలు ఉన్న పెన్షన్ ను ఒకేసారి 4000కి పెంచి అవ్వా తాతలకు పెద్ద కొడుకుగా ఉండి వారిని ఆదుకుంటున్నా రు,తల్లికి వందనం పథకం అమలు చేసి ఇంట్లో ఎంత మంది చదివే పిల్లలు ఉంటే అంత మందికి తల్లుల ఖాతా లో డబ్బులు జమ చేసారు, మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చారు,అలాగే సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలు అన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పేద ప్రజల జీవితాల లో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలుగులు నింపుతారు అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపా రు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కన్న కొడుకుల కంటే మాకు మూడు పూటల అన్నం అందేలా పింఛన్ అందిస్తున్నారని, ఆయనంటే మాకు ఎంతో గౌరవమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తో అవ్వ తాతలు తెలియజే శారు.ఈ కార్యక్రమంలో



గుంతకల్లు పట్టణ మరియు మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు జి కొట్టాల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పామిడి: సిపిఐ, సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల సమస్యలపై ఎద్దులపల్లి క్రాసింగ్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు గారు సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్ గార్ల అధ్యక్షతన....

ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి గారు సిపిఎం డివిజనల్ కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసులుగారు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు

రహీం గారు సిపిఎం సీనియర్ నాయకులు అనివి ౽

ండ్డి గారు పాల్గొని మాట్లాడుతూ...

**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి...** గత వైయస్సార్ ప్రభుత్వం ఆదేశ పరుస్తే, కూటమి ప్రభుత్వం అమ్ములు పరుస్తున్నట్టుగా ఈరోజు రాష్ట్ర పరిపాలన సాగుతుంది గతంలో ఆదానితో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు సెమి ఒప్పందాన్ని కుదుర్చుకుని 1750 కోట్లు లంచం తీసుకున్న దాని ఫలితంగా 25 సంవత్సరాల పాటు ఏపీలో విద్యుత్ వినియోగదారులపై 1 లక్ష పదివేల కోట్లు పెనబారం విద్యుత్ వినియోగదారుల పై మోపింది. అందులో భాగంగా 1 సంవత్సరం రాష్ట్ర పరిపాలన 15, 485 వేల కోట్లు ప్రజలపై ముక్కు పిండి వసూలు చేసింది. మరలా సర్దుబాటు చార్జీలని నేటికీ నాలుగు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేష్ గారు స్మార్ట్ మీటర్లు ఎక్కడ బిగిస్తే అక్కడే పగలగొట్టండి, వచ్చేది మన ప్రభుత్వమే కేసులు లేకుండా చూస్తామని ప్రగల్బాల్ పలికి, నేడు ఏపీలో స్మార్ట్ మీటర్ల కాపలాదారుడుగా ఈరోజు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు దీన్ని సిపిఐ, సిపిఎం పార్టీలు గా ఖండిస్తున్నాం. అంతేకాకుండా ఆదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. గుజరాత్లో 1- 99 పైసలు ఒక్క యూనిట్ కొంటే, ఏపీలో మాజీ గారు మాత్రం అదే ఒక యూనిట్ ను 2- 49 పైసలు కొనుక్కొని ఆ భారాన్ని ప్రజలపై మోపుతున్నారు. అంతే కాకుండా సర్దుబాటు చార్జీలని బొగ్గు కొనుగోలు చార్జీలని, ఇంధనం కొనుగోలు చార్జీలని, సర్వీస్ చార్జీలని, కోవిడ్ చార్జీలని అనేక రూపాల పైన ఈరోజు వినియోగదారులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. సీపీఐ, సిపిఎం పార్టీలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయి. స్మార్ట్ మీటర్లు ఇండ్లకు బిగిస్తే సెల్లు రీఛార్జ్ లాగా విద్యుత్ రీఛార్జ్ చేసుకోవాలి. రీఛార్జ్ అయిపోయిన వెంటనే ఆ ఇంటికి విద్యుత్తును అనుమతులు లేకుండానే కట్ చేస్తారు. ఏపీ విద్యుత్ వినియోగదారులు చీకటిలో ఉండాల్సి వస్తుంది. మన రాష్ట్రంలో పేద ప్రజలు ఎక్కువ భాగం ఉన్నారు. విద్యుత్ ఛార్జీలు బిల్లులు చెల్లించాలంటే కనీసం ఒక వారం గడువు కావాలి. ఈ స్మార్ట్ మీటర్ల పుణ్యమా అని విద్యుత్ కట్ అవుతుంది. అంతేకాకుండా విద్యుత్ మీటరు(స్మార్ట్ మీటర్ల) గుజరాత్ మహారాష్ట్ర బీహార్ లో 5000 చిల్లర ఉంటే, ఏపీలో మాత్రం





13 వేల రూపాయలు స్మార్ట్ మీటర్ ధరలు పెట్టి, వాటిని ఇంటికి బిగించి నెల ,నెల కరెంటు బిల్లులు లో స్మార్ట్ మీటర్ విలువ కలిపి వసూలు చేయబోతున్నారు. అందుకు వామపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే విద్యుత్ వినియోగదారులను కలుపుకొని మండలంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి గారు, మహిళా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సారబీ గారు,వ్యవసాయ సంగం జిల్లాహ నాయకులు ఓంకార్ గారు, నియోజకవర్గ అధ్యక్షుడు వి వినోద్ గారు కల్లూరు చౌడప్పగారు ఆర్టీసీ శాఖ కార్యదర్శి ఇమాం గారు సిపిఎం నాయకులు ముత్యాలు గారు శంకర్ గారు మరియు పాల్గొన్నారు...

## వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ చర్యలు.

.. ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 5** పోలవరం మండలం చేగొండపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస్ బాబు , పంచాయతీ సర్పంచ్ జారం. సీతామాలక్ష్మి, ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల చుట్టు ప్రక్కల శానిటేషన్ చేయించినట్లు ఎంపీడీవో తెలియజేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిల్వ మురుగనీరు మళ్లించి, పరిసరాలన్న పరిశుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు. దోమల నిర్మూలనకు నీరు నిలవన్న ప్రాంతాల్లో కాలనీవాసులంతా పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు చేగొండపల్లి సింగనపల్లి గ్రామాలలో ఫాగింగ్ చేసినట్లు ఆయన తెలియజేశారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో యు. రాజారావు, సెక్రటరీ రాజ్ కుమార్, హాస్టల్స్ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ను మర్యాదపూర్వక కలిసిన... కోయ భారతి టీచర్లు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 5** పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో రాష్ట్ర క్రీడ పాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరిని, ఆమె నివాసంలో కోయ భారతి టీచర్లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి డైరెక్టర్కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరని కలిసిన... ఏలూరు జిల్లా డి.ఎస్.డి.ఓ



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 5** పోలవరం మండలం చేగొండపల్లి ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరిని, నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు జిల్లా డి ఎస్ డి ఓ డైరెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం జిల్లాలో క్రీడాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాల గురించి డిఎస్డివోతో క్రీడా అభివృద్ధి కోసం చర్చించడం జరిగిందని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు సంబంధించిన కోచ్ లు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎస్ కే పి డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ గోడిపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు జులై 5 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి (ఎస్ కే పి) ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2025-2026 మొదటి సంవత్సరం డిగ్రీ అడ్మిషన్ల గోడపత్రాలను విడుదల చేశారు. కళాశాలలో బీఏ, బిఎస్సి,బీకాం కోర్సులు సంబంధించిన వివిధ గ్రూపులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ లక్ష్మయ్య తెలిపారు. కళాశాలలో ఎన్సిసి,ఎన్ఎస్ఎస్ ఆ 350 కు సంబంధించిన అనేక అవకాశాలు కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన బాలికల హాస్టల్ వసతి కూడా కలదని, ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు ఈ అవకాశాలను కొద్దిగా చేసుకోవాలని ప్రిన్సిపా ల్ కోరారు.అదేవిధంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూ రు నారాయణస్వామి సహకారంతో ప్రతిరోజు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కూడా కలదని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవి శంకర్ శర్మ మరియు అధ్యాపకులు డాక్టర్ గోపి నాయక్,డాక్టర్ బాలకృష్ణ, ఎన్ నారాయణ,ఫిజికల్ డైరెక్టర్ సురేష్,కళాశాల సీనియర్ అసిస్టెంట్ సాయి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలిశెట్టి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్



**చాగల్లు/తాళ్లపూడి,జూలై5,ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం చాగల్లు గ్రామ వాస్తవ్యులు మథర్ తెరిసా ఫౌండేషన్ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాస్ కుమార్తె ప్రసన్న ఇటీవల హైదరాబాద్ లోని కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో మరణించటం జరిగింది. శనివారం ఆమె చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించివారికుటుంబానికి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి కె.ఎస్ జవహర్. ఆయనతో పాటు కోడూరి ప్రసాద్, వేగి సత్యనారాయణ (చిన్న) కొడవటి మెహర్ బాబా, ముత్యాల భద్ర రావు, పోలిశెట్టి వీర వెంకట్రావు, ఉప్పలపాటి వెంకట శ్రీనివాస్, పసలపూడి సుభాష్ చంద్రబోస్, మన్నే లక్ష్మీనారాయణ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు

# రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

## రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

## అరాచకాలు , దౌర్జన్యాలే తప్ప అభివృద్ధి శూన్యం రానున్న ఎన్నికల్లో అధికారంలోకి తప్పక వస్తాం గెలుపే ధ్యేయంగా ,జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయడమే లక్ష్యంగా కృషి చేయాలి

## నూతన కార్యవర్గ నియామక సభ్యుల సన్మాన సమావేశంలో మాజీ స్పీకర్ తమ్మినేని







**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని మాజీ స్పీకర్ ,రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం అన్నారు. వైసిపి పార్టీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ బలోపేతమే ధ్యేయంగా నియమించిన నూతన కార్యవర్గ సభ్యులను ఆయన శనివారం నాడు ఆమదాలవలస లో తన నివాసం వద్ద ఘనంగా సన్మానించారు. వీరితో పాటు వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు తో పాటు వివిధ హొదాల్లో ఉన్న పలువురు నాయకులను ఘనంగా సత్కరించారు.అనంతరం నియోజకవర్గానికి చెందిన పార్టీ అనుబంధ సంఘాల నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి అరాచకాలు ,దౌర్జన్యాలు తప్ప చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. సూపర్ సిక్స్ హామీలతో ప్రజలకు ఆశలు చూపించి హామీలు అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచారన్నారు.భారతదేశానికి ఒకటే రాజ్యాంగం ఉందని అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగానికి తెర లేపిందన్నారు. ప్రజలను హింసించేలా రాష్ట్ర ప్రభుత్వ సాగిస్తున్న పరిపాలనను, పాలక పక్షంలో ఉండే లోపాలను ఎత్తిచూపుతో ప్రజల్లో, చైతన్యవంతం తీసుకురావాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల నేతలను వేధింపులే లక్ష్యంగా చట్టాలను ఉల్లంఘించడం సరికాదన్నారు. ఇటీవల ప్రభుత్వంలో పనిచేయటానికి పలువురు ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు ఆసక్తి చూపటం లేదన్నారు. కొందరు విఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకుంటే, మరికొందరు కేంద్ర సర్వీసులకు వలస వెళ్లిపోవడం వంటి సంఘటనలు ప్రభుత్వంలో లోపాలు స్పష్టం అవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో గత వైయస్ జగన్ ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనకు మధ్య ప్రజారంజక పాలనలో తేడాను ఎత్తిచూపుతూ ప్రజల్లో చైతన్యవంతమైన స్ఫూర్తిని నింపాలన్నారు. వైసిపి యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయటమే లక్ష్యంగా పార్టీ క్యాడర్ను సమయుత్వం చేసేలా, అనుబంధ సంఘ నేతలు పనిచేయాలని కోరారు. అప్పటివరకు బాధ్యతగల ప్రతిపక్షంగా ప్రభుత్వం సాగిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను ఎత్తిచూపాల్సిన బాధ్యత ఉందన్నారు. విజయనగరం జిల్లా వైసీపీ ప్రత్యేక పరిశీలకులు కిల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల తరఫున ప్రజా పోరాటాలుకు సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల రామారావు (లక్ష్మణరావు ) మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పాలనలో ప్రజలు అనుభవించిన రోజులను గుర్తు చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ క్యాడర్ను సిద్ధం చేసేలా అనుబంధ సంఘ నేతలు కృషి చేయాలన్నారు. పార్టీ అధికార ప్రతినిధి కోట గోవిందరావు మాట్లాడుతూ ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపటమే బాధ్యతగల ప్రతిపక్షం యొక్క పని అన్నారు. రానున్న రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు భరోసా ఇచ్చేలా ఐక్యతతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కింజరాపు సురేష్ బూర్జ ఎంపీపీ ప్రతినిధి కర్నెన నాగేశ్వరరావు మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు గుమ్మడి రాంబాబు మాజీ డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ముట్ట విజయ్ సరుబుజ్జిలు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్ పొందూరు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బాడన సునీల్ పొందూరు మాజీ మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ జిల్లా మీడియా సెల్ అధ్యక్షులు బోర నర్సు నాయుడు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి.ఎం లంక అభివృద్ధికి గ్రామస్తుల సహకారం ఎంతైనా అవసరం



జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి,ఎమ్మెల్యే నాయకర్.

**నర్సాపురం జులై 5 ప్రజాజ్యోతి ప్రతినిధి :** నరసాపురం మండలంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి దత్తత గ్రామమైన పెద్దమైన వాని లంక గ్రామంలో డెలాయిట్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ తో చేపట్టిన అభివృద్ధి పనులను నరసాపురం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అనిరుధ్ ఎస్ పులిపాక సంయుక్తంగా శనివారం పరిశీలించారు.తొలుత పిఎం లంక డిజిటల్ భవన్ కు చేరుకుని అక్కడ నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను స్వయంగా పరిశీలించి విద్యార్థులు ఏఏ ప్రాంతాల నుండి వచ్చి శిక్షణ పొందుతున్నారు, తదితర వివరాలను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంలో పీఎం ఇంటర్నెన్ షిప్ పథకం మీకు తెలుసా అని విద్యార్థులను ప్రశ్నించారు.ఈ పథకం ద్వారా యువత నైపుణ్య అభివృద్ధి శిక్షణకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే శిక్షణతో పాటు స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందని, పేరుగాంచిన కంపెనీలో శిక్షణ అనంతరం ఉద్యోగాలకు ఎంపిక చేయడం కూడా జరుగుతుందని వివరించారు. అక్కడి గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ అమ్మగా పిలుచుకునే నిర్మలమ్మ ఇప్పటికే మా గ్రామానికి ఎంతో చేశారని, వారికి మేమంతా ఎంతో రుణపడి ఉన్నామన్నారు. మా గ్రామంలో 100 గృహాలకు పీఎం సూర్య ఘర్ కింద సోలార్ ప్యానల్స్ మంజూరు చేయడం జరిగిందని, అలాగే గ్రామం మొత్తం అన్ని గృహాలకు సోలార్ ప్యానల్స్ ఉచితంగా అందించాలని, ఇల్లు లేని వారికి గృహ నిర్మాణాలు చేయించాలని ఈ విషయాలను నిర్మలమ్మ దృష్టికి తీసుకెళ్లాలని వ్యక్తిగత కార్యదర్శిని గ్రామస్తులు కోరడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మా జిల్లాలో పీఎం లంక గ్రామాన్ని కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ దత్తత తీసుకొని అభివృద్ధి చేయడం మేమంతా వారికి రుణపడి ఉన్నామన్నారు. పీఎం లంక గ్రామం సముద్రపు కోతకు గురై ముంపుకు గురికావడంతో కనుమరుగయ్యే పరిస్థితి ఉందని గ్రామస్థుల ద్వారా తెలుసుకున్న కేంద్ర మంత్రి ప్రస్తుతం రూ.13.75 కోట్ల రూపాయల వ్యయంతో డిలైట్ కంపెనీ చేపట్టిన సముద్రపు కోత నిరోధక అడ్డుకట్ట అక్టోబర్ నాటికి నిర్మాణం పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.గ్రామాభివృద్ధికి చేసే ప్రతి పనికి గ్రామస్తుల సహకారం చాలా అవసరమని, ఇది మీ గ్రామం కోసం, మీ శ్రేయస్సు కోసం చేస్తున్న పని అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అనిరుధ్ ఎస్ పులిపాక మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ గ్రామాభివృద్ధికి చేపట్టిన పనుల పర్యవేక్షణకు నేడు ఢిల్లీ నుండి రావడం జరిగిందని, మీరు సమావేశంలో కోరిన అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. అనంతరం "జియో టెక్స్టైల్ ట్యూబ్ సీవాల్"" (సముద్రపు రక్షణ గోడ) నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.సంబంధించిన డిలైట్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ఎన్ని కిలోమీటర్ల మేర నిర్మాణం చేపట్టారు, నిర్మాణం ఎన్ని దశల్లో ఏ విధంగా జరుగుతుంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.రక్షణ గోడ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి వ్యక్తిగత సహాయకులు విష్ణు సింగ్, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, జల వనరుల శాఖ ఎస్.ఇ నాగార్జున, ఈఈ సత్యనారాయణ, ఏఈఈ రమణ, జి ఎస్ డబ్ల్యూ అధికారి వై.దోసి రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఇ రఘునాథ్ బాబు, డిలైట్ కంపెనీ సీనియర్ కన్సల్టెంట్ అభయ్ వర్మ, పెదమైన వానిలంక సర్పంచ్ కె.కనకదుర్గ, తహసిల్దార్, ఓ పి ఆర్ డి నవీన్, పంచాయతీ కార్యదర్శి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ కేంద్రంగా ఉగ్రకార్యాకలాపాలు

**విజయవాడ :** భారత దేశంలో ఉగ్రవాదులు అంటే గుర్తుకు వచ్చేది జమ్మూ కశ్మీర్, తర్వాత రాజస్థాన్, పంజాబ్, ఢిల్లీ, ముంబై గుర్తొస్తాయి. కానీ, ప్రస్తుతం దేశమంతా ఉగ్రవాదులు విస్తరిస్తున్నారు. అయితే ఇంతకాలం ప్రశాంతం అనుకున్న ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా పట్టుబడుతున్న ఉగ్రవాదులు తెలుగువారు ఉలిక్కిపడేలా చేస్తున్నారు. ఈ ఘటనలతో ఆంధ్రప్రదేశ్ ఉగ్రవాదుల ఆశ్రయంగా మారిందా అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మే నెలలో విజయనగ రంలో ఇద్దరు ఉగ్రవాదులను ఎన్ఐఏ అరెస్టు చేసింది. పేలుళ్లకు కుట్ర పన్నిన సమయంలో పక్కా సమాచారంతో ఇద్దరిని అరెస్టు చేశారు. దీంతో ప్రశాంతంగా ఉండే విజయనగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఇక తాజాగా రాయలసీమలోని అన్నమయ్య జిల్లాలో మరో ఇద్దరు ఉగ్రవాదులు పట్టుపడ్డారు. ఈ ఘటన ఆంధ్రప్రదేశ్‌లో కలకలం రేపింది. 30 ఏళ్లుగా పరారీలో ఉన్న ఇద్దరు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులు, అబూబక్కర్ సిద్దీక్(60), మొహమ్మద్ అలీ అలియాస్ యూనుస్ (కేరళలోని మేళపలయం), తమిళనాడు యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్), ఆంధ్రప్రదేశ్ పోలీసుల సహకారంతో జూన్ 30న అరెస్టయ్యారు. వీరు 1995లో చెన్నైలో హిందూ మున్నాని కార్యాలయంలో బాంబు పేలుడు, నాగూరులో పార్సిల్ బాంబు దాడి, 1999లో చెన్నై, తిరుచ్చి, కోయంబత్తూరు, కేరళలో ఏడు చోట్ల బాంబు దాడులు, 2011లో ఎల్.కే. అద్వానీ రథయాత్ర సమయంలో పైపు బాంబు దాడి కుట్రతో సహా అనేక ఉగ్రవాద కార్యకలాపాల్లో నిందితులుగా ఉన్నారు.అబూబక్కర్ సిద్దీక్, మొహమ్మద్ అలీ అలియాస్ యూనుస్ రాయచోటిలో మారువేషంలో జీవనం సాగిస్తున్నారు. సిద్దీక్ స్థానియ యువతిని పెళ్లి చేసుకుని ఇక్కడే అందరితో కలిసిపోయాడు. స్థానికులతో పరిచయాలు పెంచుకున్నాడు. చీరల వ్యాపారం చేస్తున్నాడు. మహ్మద్ అలీ మరో చిరు వ్యాపారం చేస్తున్నాడు. స్థానికులు వీరి గురించి తెలియకుండా సహకారం అందిస్తూ వచ్చారు.చెన్నై ఇంటెలిజెన్స్ బ్యూరో, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) రెండు నెలల పాటు వీరిపై నిఘా పెట్టాయి. స్థానిక పోలీసుల సహాయంతో వీరిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు తర్వాత వీరిని తమిళనాడుకు తరలించారు, అక్కడ మరింత దర్యాప్తు జరుగుతోంది. ఈ ఘటన స్థానికుల్లో భయాందోళన కలిగించింది. ఇంతకాలం ఉగ్రవాదులు తమ మధ్య సాధారణంగా తిరుగుతూ ఉండటం షాక్‌కు గురిచేసిందిఆంధ్రప్రదేశ్ ఉగ్రవాదులకు ఆశ్రయంగా మారుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రాయచోటి వంటి చిన్న పట్టణాల్లో ఉగ్రవాదులు మారువేషంలో దాక్కున్న సంఘటనలు బయటపడటంతో జాతీయస్థాయిలో చర్చనీయాంశమైంది.ఆంధ్రప్రదేశ్‌లో గతంలోను పలుమార్లు ఉగ్రవాదులు పట్టుబడ్డారు. 2007లో హైదరాబాద్‌లోని మక్కా మసీదు వద్ద జరిగిన బాంబు పేలుళ్లు, 2013లో దిల్‌సుఖ్‌నగర్ బాంబు దాడులలో భారతీయ ముజాహిదీన్ (ఐఎమ్) వంటి సంస్థలతో సంబంధం ఉన్న ఉగ్రవాదులు పట్టుబడ్డారు. ఈ ఘటనలలో ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు ఉగ్రవాదులకు తాత్కాలిక ఆశ్రయంగా ఉపయోగపడినట్లు దర్యాప్తులో తేలింది. 2014?16 మధ్య, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధాలున్న కొందరు వ్యక్తులు గుర్తించబడ్డారు. ఎన్ఐఏ. దర్యాప్తులో గుంటూరు, నెల్లూరు వంటి ప్రాంతాలలో ఐఎస్ రిక్రూట్‌మెంట్ కార్యకలాపాలకు సంబంధించిన కొందరు అనుమానితులు అరెస్టయ్యారు. మదనపల్లి, రాజమండ్రిలో కూడా ఉగ్రవాదులను ఎన్ఐఏ అరెస్టు చేసింది. జమ్మూ కశ్మీర్‌కు చెందిన ఉగ్రవాది గతంలో మదనపల్లికి చెందిన యువతిని పెళ్లి చేసుకుని ఇక్కడే స్థిరపడ్డాడు. చాలాకాలం తర్వాత అతడిని ఎన్ఐఏ గుర్తించింది. ఎల్‌కే.అధ్వానీ హత్యకు యత్నించిన ఉగ్రవాదులను 2013లో రాజమండ్రిలో పోలీసులు అరెస్టు చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు ప్రధానంగా జమ్మూ కాశ్మీర్ లేదా ఇతర ఉత్తర రాష్ట్రాలతో పోలిస్తే తక్కువగా ఉన్నప్పటికీ విజయనగరం, రాయచోటి వంటి సంఘటనలు రాష్ట్రంలో నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి.

## ఆత్మహత్యకు యత్నించిన మహిళను కాపాడిన వేటపాలెం ఎస్సై



**బాపట్ల జులై 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం గ్రామానికి చెందిన కోనేటి నగర్ నివాసితురాలు పొట్లూరి నందిని (27) కుటుంబ సమస్యల నేపథ్యంలో శనివారం ఆత్మహత్యకు యత్నించింది. ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయిన ఆమెను కుటుంబ సభ్యులు కనిపించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు వేటపాలెం ఎస్సై జనార్ధన్ వెంటనే స్పందించారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా జిల్లా ఐటీ కోర్ విభాగం అందించిన సమాచారం ద్వారా మహిళ ఉన్న ప్రదేశాన్ని గుర్తించి, తన సిబ్బందితో కలసి కాలువ దగ్గర ఆత్మహత్యకు యత్నిస్తున్న ఆమెను సమయస్ఫూర్తితో కాపాడారు.ఈ సందర్భంగా ఎస్సై జనార్ధన్ మాట్లాడుతూ ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంటుంది. ఆత్మహత్య ఏ పరిస్థితిలోనూ ఉత్తమ మార్గం కాదు అంటూ హితవు పలికారు. బాధిత మహిళకు భరోసా ఇచ్చి, సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని తెలిపారు. ఎస్సై జనార్ధన్ స్పందనను ప్రశంసించిన ఆమె కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ అధికారుల శక్తివంతమైన చర్యను అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్, వీరి సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## వైఎస్సార్సీపి కోనసీమ విస్తృతస్థాయి సమావేశం

### పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

**ముదునూరి మురళికృష్ణంరాజు**





**కాకినాడ జులై 5 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర)** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గ కేంద్రంలో వైఎస్సార్సీపి పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళికృష్ణంరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. వైఎస్సార్సీపి పునర్నిర్మాణ దశలో ఉంది. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని పటిష్టంగా నిర్మించాలి. కార్యకర్తల సమన్వయంతోనే విజయం సాధ్యం అవుతుంది అని పేర్కొన్నారు. సమావేశంలో నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్యులు, మండల అధ్యక్షులు, శ్రేణుల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి తాము అంకితభావంతో పని చేస్తామని కార్యకర్తలు తీర్మానించారు.

## వైకాపా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా జింకల రామాంజనేయులు నియామకం



**గుంతకల్లు జులై 5 (ప్రజా జ్యోతి):** వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం నుండి మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణానికి చెందిన అనంతపూర్ జిల్లాలోనే మంచి పేరు తెచ్చుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయు లు ని "వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియమించడం జరిగింది. అందుకుగాను గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి తరపున మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, వైఎస్ఆర్సిపి నాయకుల కార్యకర్తలు అభిమానులు జింకల రామాంజనేయులు కు ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## మళ్లీ వైసీపీ గూటికి విజయసాయి

**నెల్లూరు :** వైసీపీలోకి విజయసాయిరెడ్డి వస్తారా? అందుకు అవసరమైన చర్చలు సాగుతున్నాయా? జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసారా? విజయసాయిరెడ్డి సైతం మొగ్గ చూపారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల పార్టీ ముఖ్య నేత జగన్మోహన్ రెడ్డి వద్ద ఇదే విషయాన్ని ప్రస్తావించినట్లు తెలుస్తోంది. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉందని.. విజయసాయి రెడ్డి లాంటి నేత ఉంటే బాగుంటుందని.. విజయసాయిరెడ్డిని పార్టీలోకి పెద్దమంటూ ఆయన ప్రతిపాదన పెట్టినట్లు సమాచారం. అయితే సాయి రెడ్డి వస్తే తనకు ఎటువంటి అభ్యంతరం లేదని జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లు ప్రచారం సాగుతోంది. ఒకవేళ విజయసాయిరెడ్డి వైసీపీలోకి వస్తే అది సంచలన అంశంగా మారనుంది.వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో విజయసాయి రెడ్డికి సుదీర్ఘ అనుబంధం ఉంది. ఆ కుటుంబ ఆడిటర్ గా ఉండే విజయసాయిరెడ్డి జగన్మోహన్ రెడ్డికి దగ్గరయ్యారు. ఆయన పరిశ్రమలకు సంబంధించి అన్ని కార్యకలాపాలను చూసుకునేవారు. అందులో భాగంగానే జగన్ పై వచ్చిన అవినీతి కేసుల్లో కూడా విజయసాయిరెడ్డి నిందితుడిగా మారారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు 16 నెలల పాటు జైలు జీవితం కూడా అనుభవించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు, ఆ పార్టీ విస్తరణ, కేంద్ర పెద్దలతో సాన్నిహిత్యం, పార్టీని అధికారంలోకి తీసుకుని

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com